


# మనజనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

సంపుటి : 6 సంచిక : 226 పేజీలు : 8 వెల : రూ.2/- గురువారం 10 సెప్టెంబర్ 2026 వైయస్ఆర్ కడప

Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## ఏపీలో స్థానిక ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఖరారుకు షెడ్యూల్ విడుదల

సెప్టెంబర్ 11న ఫొటో సహిత ఓటర్ల జాబితా ప్రదర్శన

15వ తేదీన పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా రూపకల్పన




## స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా.. నోటీసు ఎలా ఇస్తారు?

- గ్రేటర్ నొయిడా ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ నోటీసు జారీచేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం







## 10వేల కోట్లతో రైల్వే కారిడార్లు

- దేశవ్యాప్తంగా రైల్వే మల్టీ ట్రాకింగ్
- ఘట్‌కేసర్-కాజీపేట మధ్య నాలుగో లైన్
- నాలుగు పరిధిలో 5 మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు
- దక్షిణాదిలో 5, ఉత్తరాదిలో 3 ప్రాజెక్టులు
- 7 రైల్వే కారిడార్లలో 4 లేన్ల ట్రాక్ నిర్మాణం
- తెలుగు రాష్ట్రాలకు భారీ ప్రయోజనం
- 4,790 గ్రామాలకు రవాణా సదుపాయాలు
- పెరిగనున్న రైళ్ల రాకపోకల సామర్థ్యం
- రైల్వేపై కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

## ప్రతి వారం ప్రజల మధ్యనే

# ఉంటా...

సుపరిపాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన చేస్తాం

ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

కోనసీమలో 'మీ భూమి - మీ హక్కు' గ్రామసభ








## నవ్యాంధ్ర పర్యాటకానికి అంతర్జాతీయ స్థాయి ప్రాచుర్యం

● నవ్యాంధ్రలో తొలిసారిగా 41వ 'ఐఏటీఓ' జాతీయ సదస్సు" ● ఇండియా - ది వరల్డ్స్ నెక్స్ట్ టూరిజం ఆపర్చునిటీ" థీమ్‌తో సదస్సు నిర్వహణ

**విశాఖపట్నం,మన జనప్రగతి, సెప్టెంబర్ 09:** ఆంధ్రప్రదేశ్ లో బాధ్యతాయుతమైన, పర్యావరణహిత పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో, కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో రాష్ట్రంలో పర్యాటక విప్లవం ఆవిష్కృతమవుతోందని ఆయన మిగతా2లో...

## గరివిడి వెటర్నరీ కళాశాలపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు

- కళాశాలను ఏర్పాటు చేసింది టీడీపీ.. నిర్వీర్యం చేసింది వైసీపీ
- ఆరు నెలల్లో 253 బోధనా పోస్టుల భర్తీ.. వీసీఐ అనుమతుల పునరుద్ధరణ
- వైసీపీ నేతలు ముందు తమ ఐదేళ్ల పాలనపై ఆత్మపరిశీలన చేసుకోవాలి:
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి,మన జనప్రగతి, సెప్టెంబర్ 09:** గరివిడి వెటర్నరీ కళాశాలకు వీసీఐ అనుమతులు లభించకపోవడంపై వైసీపీ నేతలు మాట్లాడటం చూస్తుంటే... అసలు వారికి ఆ అంశంపై మాట్లాడే నైతిక హక్కు ఎవరు ఇచ్చారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. ఐదేళ్లు అధికారంలో ఉండి కళాశాల అభివృద్ధిని పట్టించుకోని వారు, ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రజలకు మెరుగైన పశువైద్య సేవలు అందించడంతో పాటు, ఈ ప్రాంతంలో వెటర్నరీ విద్యను అభివృద్ధి చేయాలనే మిగతా2లో...



## ప్రతిష్టాత్మకంగా గోదావరి పుష్కరాలు

- రహదారుల అభివృద్ధికి రూ. 300 కోట్ల మంజూరు
- ఆర్థిక శాఖ ఆమోదం
- ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**అమరావతి,మన జనప్రగతి, సెప్టెంబర్ 09:** సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రోడ్ల అభివృద్ధికి రూ. 300 కోట్లకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపినట్లు మంత్రి బి.సీ. జనార్ధనరెడ్డి తెలిపారు. ఈ నిధులతో గోదావరి పరిసర ప్రాంతాల్లోని మిగతా2లో...

## ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన ఏపీ వక్ఫ్ బోర్డు

- తాలీమ్-ఎ-హునర్ కు అంతర్జాతీయ గుర్తింపు.
- అధికారికంగా రికార్డ్ హోల్డర్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు.
- విద్యా రంగంలో వినూత్న కార్యక్రమానికి అరుదైన గౌరవం.
- ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్



**అమరావతి,మన జనప్రగతి, సెప్టెంబర్ 09:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చరిత్రలో మరో అరుదైన ఘనత నమోదైంది. పేద, ప్రతిభావంతమైన ముస్లిం విద్యార్థులకు నాణ్యమైన ఉచిత రెసిడెన్షియల్ విద్యను అందించేందుకు చేపట్టిన ప్రతిష్టాత్మక తాలీమ్-ఎ-హునర్ కార్యక్రమానికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ఈ కార్యక్రమాన్ని గుర్తిస్తూ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డును అధికారికంగా రికార్డ్ హోల్డర్ గా ప్రకటించింది. మోస్ట్ మెరిటోరియస్ మిగతా2లో...

## ఏపీలో విద్యుత్ వాహనాలకు మరింత ప్రోత్సాహం

● ఈవీ పాలసీతో పర్యావరణహిత రవాణా వ్యవస్థకు బలమైన పునాది ● విద్యుత్ వాహనాల కొనుగోలుపై 5 శాతం రాయితీ

● ఐదేళ్లపాటు రోడ్ ట్యాక్స్ మినహాయింపు

● రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




## అసెంబ్లీ సమావేశాలు..తొలి రోజు సంఘటనలపై ప్రత్యేక విచారణ

- సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:మన జనప్రగతి, సెప్టెంబర్ 09:** అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా తొలి రోజు చోటుచేసుకున్న సంఘటనలపై ప్రత్యేకంగా విచారణ జరిపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమగ్ర విచారణ కోసం జాయింట్ సీపీ విజయ్ కుమార్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మిగతా2లో...



మనజనప్రగతి
తెలుగు దినపత్రిక



# ప్రతి వారం ప్రజల మధ్యనే ఉంటా...

**అమరావతి, మన జనప్రగతి, సెప్టెంబర్ 09:** సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు మూల మంత్రాలతోనే కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సచివాలయానికి పరిమితమై పనిచేయడం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య ఉంటూ వారి జీవితాల్లో వెలుగులు నింపడమే అసలైన సుపరిపాలన అని, దానికోసం తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గంలోని మాచడవ పందువారిపేటలో బుధవారం నిర్వహించిన 'మీ భూమి – మీ హక్కు' గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి వారం ప్రజల వద్దకే వస్తున్నానని, వారి బాగోగులు తెలుసుకుంటూ పాలన సాగిస్తున్నానని తెలిపారు. ప్రతినెలా ఒకటో తేదీన పేదల వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ వారి కష్టసుఖాలను తెలుసుకుంటున్నానని సీఎం గుర్తుచేశారు. అలాగే, ప్రతి నెలా మూడో శనివారం 'స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో, నాలుగో శనివారం పీ4 (ప్రజలు, ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యం) కార్యక్రమంలో పాల్గొంటూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరిగితేనే సంపద సృష్టి జరుగుతుందని, తద్వారా ప్రజలంతా గౌరవంగా జీవించేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రతి నెలా 9వ తేదీన 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమం ద్వారా రైతులకు, యజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నామని సీఎం తెలిపారు. భూమిపై యజమానులకు తిరుగులేని హక్కులు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత పాలకులు తమ ఐదేళ్ల పాలనలో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేశారని, రికార్డులను తారుమారు చేసి ఘోరాలు, నేరాలు, పాపాలు చేశారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల భూములను కాజేసేందుకు కుట్ర పన్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ప్రమాదకర చట్టాన్ని రద్దు చేసి ప్రజలకు భరోసా ఇచ్చిందని గుర్తుచేశారు."రీసర్వే పేరుతో గత ప్రభుత్వం చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన భూములపై కూడా తమ ఫొటోలు వేసుకున్నారు. సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకునే పిచ్చి ఏమిటో ఎవరికీ అర్థం కాలేదు. తమకు ఇష్టం లేని వ్యక్తుల భూములను, ఆస్తులను 22ఏ జాబితాలో చేర్చి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. అందుకే ఇప్పుడు పటిష్ఠమైన రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి, ఎక్కడా అవకతవకలకు తావులేకుండా బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, ఈ–కేవైసీ, క్యూఆర్ కోడ్ వంటి భద్రతా ఫీచర్లతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నాం"అని చంద్రబాబు వివరించారు. భూమికి సంపూర్ణ భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ అజెండా అని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 8,234 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి, 36 లక్షల మందికి రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు అందించామని తెలిపారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మిగిలిన 8,582 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి మొత్తం 56 లక్షల పాస్ పుస్తకాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆటో మ్యూటేషన్ సేవలు అందుబాటులోకి తెచ్చామని, వారసత్వ భూముల విభజనలో స్టాంప్ డ్యూటీని కేవలం రూ.1000కి పరిమితం చేయడం ద్వారా 1.25 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చామని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల ఎకరాలను 22ఏ జాబితా నుంచి తొలగించి లక్షలాది మందికి ఊరట కల్పించామని అన్నారు. శెట్టిపల్లి కంగుంది, వట్టిచెరుకూరు, ముదినేపల్లి వంటి ప్రాంతాల్లో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న 244 కీలక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించామని తెలిపారు. అమలాపురం, ముమ్మిడివరం, రామచంద్రాపురంలో బ్రిటిష్ కాలం నాటి (1908) 22ఏ(1) నిషేధిత భూముల సమస్యను కూడా పరిష్కరిస్తున్నామని, దీని ద్వారా 1410 మందికి చెందిన 56.37 ఎకరాల భూమికి విముక్తి కల్పిస్తున్నామని ప్రకటించారు. "గొడ్డలి పార్టీ తారుమారు చేసిన రికార్డులను ప్రక్షాళన చేసి భూ సమస్యలను కొలిక్కి తెస్తున్నాం" అని ఆయన వ్యాఖ్యానించారు. భూమి భద్రతతో పాటు నీటి భద్రతకు కూడా తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సీఎం అన్నారు. ఈ ఏడాది తీవ్రమైన ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ, గోదావరి నుంచి వెయ్యి టీఎంసీలకు పైగా నీరు సముద్రంలో వృథాగా కలిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# నవ్యాంధ్ర పర్యాటకానికి అంతర్జాతీయ స్థాయి ప్రాచుర్యం

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. విశాఖపట్నంలోని నోవాటెల్ హోటల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, ఈ నెల 10 నుండి 12 వరకు విశాఖ వేదికగా జరగనున్న 41వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ జాతీయ సదస్సు వివరాలను మంత్రి దుర్గేష్ మీడియాకు వెల్లడించారు. సెప్టెంబర్ 13న ఐఏటీఓ సభ్యుల కోసం ఏపీలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో 6 ప్రత్యేక 'పోస్ట్ కన్వెన్షన్' టూర్లు ఏర్పాటు చేశామన్నారు. నవ్యాంధ్రలో తొలిసారిగా ప్రతిష్టాత్మక 'ఐఏటీఓ' జాతీయ సదస్సు..గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా ఏపీఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. భారతదేశంలో ఇన్–బౌండ్ టూరిజం అభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యంగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ ప్రతిష్టాత్మక 41వ జాతీయ సదస్సును ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం వేదికగా ఈ నెల 10 నుండి 12వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తోందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. "ఇండియా – ది వరల్డ్స్ నెక్స్ట్ టూరిజం ఆపర్చునిటీ" అనే ముఖ్య థీమ్ తో జరుగుతున్న ఈ సదస్సులో దేశవ్యాప్తంగా 1,000 మందికి పైగా పర్యాటక రంగ ప్రతినిధులు, ప్రముఖ టూర్ ఆపరేటర్లు, విధాన నిర్ణేతలు మరియు పారిశ్రామికవేత్తలు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 2,068 కంటే ఎక్కువ మంది ప్రతినిధులతో ఇన్–బౌండ్ టూరిజంలో అగ్రగామిగా ఉన్న ఐఏటీఓ ) జాతీయ సదస్సుకు విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒకసారి జరిగిన ఈ సదస్సు, నవ్యాంధ్రప్రదేశ్ ఆవిర్భావం తర్వాత జరగడం ఇదే తొలిసారి అని తెలిపారు. ఈ వేదిక ఏపీ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడానికి దోహదపడుతుందన్నారు. రేపు (గురువారం) సాయంత్రం జరిగే ఐఏటీఓ జాతీయ సదస్సు ప్రారంభ కార్యక్రమానికి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. అదే విధంగా కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి భువనేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు మరియు పర్యాటక రంగ ప్రముఖులు హాజరుకానున్నారన్నారు. ఈ సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ 1000కి.మీలకు పైబడిన సుదీర్ఘ సముద్ర తీరం, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం, అరకు లోయ, గిరిజన సంస్కృతి, బౌద్ధ క్షేత్రాలు మరియు సహజ సౌందర్యాన్ని అంతర్జాతీయ పర్యాటక పటంలో నిలపడానికి వేదిక సుగమమైందన్నారు.

# గరివిడి వెటర్నరీ కళాశాలపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఉద్దేశంతో 2016లో గరివిడిలో వెటర్నరీ కళాశాలను ఏర్పాటు చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అని అచ్చెన్నాయుడు తెలిపారు. 2017 ఏప్రిల్‌లో రూ.81.72 కోట్లతో పరిపాలనా అనుమతులు మంజూరు చేశామని, 2018 ఫిబ్రవరిలో సుమారు 90 ఎకరాల భూమిని కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించామని వివరించారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన ఐదేళ్ల సమయం అధికారంలో ఉన్న వైసీపీ ఏం చేసింది? అని మంత్రి నిలదీశారు. ఐదేళ్లలో ఒక్క బోధనా పోస్టునైనా భర్తీ చేశారా?అవసరమైన ప్రయోగశాల పరికరాలు సమకూర్చారా? వీసీఐ ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించారా? నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేశారా? కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించారా? ఈ ప్రశ్నలకు వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2024 ఆగస్టు నాటికి పూర్తికావాల్సిన నిర్మాణ పనులు గత ప్రభుత్వ హయాంలో పూర్తి కాలేదని, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు కూడా ముందుకు సాగలేదని తెలిపారు. పెండింగ్ బిల్లులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరించిందని స్పష్టం చేశారు. గరివిడి వెటర్నరీ కళాశాలలో మౌలిక వసతుల విషయంలో ఎలాంటి ప్రధాన లోపాలు లేవని తాజా వీసీఐ పరిశీలన స్పష్టం చేసిందని అచ్చెన్నాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవసరమైన ప్రయోగశాల పరికరాలు సమకూర్చడంతో పాటు అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, క్లినికల్ కాంప్లెక్స్, బాలురు, బాలికల వసతిగృహాల నిర్మాణ పనులను పూర్తి చేసిందన్నారు. వీసీఐ ప్రమాణాలకు అనుగుణంగా దాదాపు 99 శాతం మౌలిక వసతుల పనులు పూర్తయ్యాయని తెలిపారు. కళాశాలలో సిబ్బంది కొరతను పూర్తిగా పరిష్కరించేందుకు ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు కలిపి మొత్తం 253 బోధనా పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి పొందామని మంత్రి తెలిపారు. ఇప్పటికే వీసీఐ సూచనల మేరకు కాంట్రాక్ట్ అధ్యాపకులను నియమించి మొత్తం బోధనా సిబ్బంది సంఖ్యను 77కు పెంచామని చెప్పారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల రెగ్యులర్ నియామక ప్రక్రియలో ఆలస్యం జరిగిందని, అయితే ఆరు నెలల్లో నియామక ప్రక్రియను పూర్తి చేసి వీసీఐ అనుమతులను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటం గత ప్రభుత్వానికి అలవాటుగా మారిందని మంత్రి మండిపడ్డారు. గరివిడి వెటర్నరీ కళాశాలకు వీసీఐ అనుమతుల పునరుద్ధరణ కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అవసరమైన బోధనా సిబ్బంది నియామకాలను పూర్తి చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని స్పష్టం చేశారు. ఇకనైనా వైసీపీ నేతలు విమర్శలు చేసే ముందు తమ ఐదేళ్ల పాలనను ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని అచ్చెన్నాయుడు సూచించారు.

# ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన ఏపీ వక్ఫ్ బోర్డు

(మొదటి పేజీ తరువాయి)

స్టూడెంట్స్ గాట్ ఫ్రీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ (మాస్) విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు పేరును సంస్థ తన అధికారిక రికార్డుల్లో నమోదు చేసి, ఇందుకు సంబంధించిన వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లోనూ ప్రచురించింది. ఈ సందర్భంగా ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, వక్ఫ్ బోర్డు విద్యా రంగంలో చేపట్టిన తాలీమ్–ఎ–హునర్ కార్యక్రమానికి అంతర్జాతీయ గుర్తింపు రావడం ఎంతో గర్వకారణం. ఆర్థిక పరిస్థితి కారణంగా ప్రతిభావంతులైన విద్యార్థుల కలలు ఆగిపోకూడదనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం. ఇప్పుడు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఏపీ వక్ఫ్ బోర్డు అధికారిక రికార్డ్ హోల్డర్‌గా స్థానం సంపాదించడం మా కృషికి లభించిన గొప్ప గుర్తింపు అని తెలిపారు. ఈ విజయం కేవలం వక్ఫ్ బోర్డుదే కాదు. తాలీమ్–ఎ–హునర్ ద్వారా కొత్త భవిష్యత్తును నిర్మించుకుంటున్న ప్రతి విద్యార్థిదీ. ఈ గుర్తింపు మాపై మరింత బాధ్యతను పెంచింది. విద్య, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో మరిన్ని వినూత్న కార్యక్రమాలను చేపట్టి పేద, ప్రతిభావంతమైన విద్యార్థులకు అండగా నిలుస్తాం" అని అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో, మంత్రి నారా లోకేశ్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ ప్రోత్సాహం, సహకారంతో వక్ఫ్ బోర్డు విద్యా సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఆయన తెలిపారు.

# అసెంబ్లీ సమావేశాలు..తొలి రోజు సంఘటనలపై ప్రత్యేక విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఫామ్‌హౌస్‌లో ఉండి కుట్రలు చేసేవారిపైనా చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు. అసెంబ్లీ ఘటనకు సంబంధించి క్రిమినల్ కేసులు నమోదు చేసి విచారణ జరిపిస్తామని చెప్పారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ బాధ్యతగా వ్యవహరించలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. దళితులు తిరిగిన ప్రాంతాన్ని శుద్ధి చేసి ఉన్మాదాన్ని చాటుకున్నారని మండిపడ్డారు. జరిగిన తప్పిదాన్ని గుర్తించి దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చేసిన తప్పును సరిదిద్దుకుని క్షమాపణ చెబితే వారి కిరీటం కిందపడుతుందా? అని ప్రశ్నించారు. దళితులను ఉద్దేశపూర్వకంగా అవమానించిన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఏపీలో స్థానిక ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఖరారుకు షెడ్యూల్ విడుదల

**అమరావతి, మన జనప్రగతి, సెప్టెంబర్ 09:** ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ దిశగా రాష్ట్ర ఎన్నికల సంఘం వడివడిగా అడుగులు వేస్తోంది. రాబోయే ఎన్నికలకు సంబంధించి ఫొటోలతో కూడిన పూర్తిస్థాయి ఓటర్ల జాబితాలను తక్షణమే సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా రూపకల్పనలో ఎటువంటి లోపాలకు తావులేకుండా పక్కాగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

# స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా..నోటీసు ఎలా ఇస్తారు?

**హైదరాబాద్:మన జనప్రగతి, సెప్టెంబర్ 09:**
జులైలో జరిగిన కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిరసనల్లో పాల్గొన్నందుకు ఓ విద్యార్థికి గ్రేటర్ నొయిడా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ నోటీసు జారీచేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని తాము స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా.. వాటిని ఉల్లంఘించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. 'ఓ విద్యార్థికి మేజిస్ట్రేట్ నోటీసు ఎలా ఇస్తారు? విద్యార్థులపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోరాదని మా ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. అయినప్పటికీ ఓ మేజిస్ట్రేట్‌కు అలా చేయడానికి ఎంత ధైర్యం?' అని సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం మండిపడింది. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ధర్మాసనం జోక్యం చేసుకోవాలని కోరారు. దీనిపై సీజేఐ స్పందిస్తూ.. గౌతమ్‌బుద్ధ నగర్ జిల్లా మేజిస్ట్రేట్, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌ల నుంచి వివరణ కోరనున్నట్లు తెలిపారు.

# 10వేల కోట్లతో రైల్వే కారిడార్లు

**న్యూఢిల్లీ,మన జనప్రగతి, సెప్టెంబర్ 09:** దేశంలోని ఏడు కీలక రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో బుధవారం సమావేశమైన క్యాబినెట్ కీలక రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణలో ఒక ప్రాజెక్టుకు, ఏపీలో ఒక ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా, బిలాస్‌పూర్–కాంతి నగరాలను కలుపుతూ ఈ ప్రాజెక్టులు ఉండనున్నాయి. ఇప్పటికే మూడు రైల్వే లైన్లు ఉన్న పలు ప్రాంతాల్లో నాలుగో లైన్ ఏర్పాటుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆయా ప్రాజెక్టులకు సంబంధించి ఇప్పటికే రూ.2,000 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయని, మరో 5,000 కిలోమీటర్ల పనులు జరుగుతున్నాయని, వీటికి ఆమోదం లభించిందని మంత్రి తెలిపారు. అలాగే, మరో 4,000 కిలోమీటర్ల మేర పనులకు సంబంధించిన డీపీఆర్ సిద్ధం చేస్తున్నామన్నారు. తెలంగాణకు సంబంధించి ఒక ప్రాజెక్టుకు ఆమోదం లభించింది. ఇది ఘట్‌కేసర్–కాజీపేట మధ్య 110 కిలోమీటర్ల పొడవైన నాలుగో లైన్ నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. దీని విలువ రూ.2,419 కోట్లుగా ప్రభుత్వం నిర్ధరించింది. ఏపీకి సంబంధించి అరక్కోణం–రేణిగుంట సెక్షన్‌లో 77 కిలోమీటర్ల పొడవుతో 3,4 లైన్ల నిర్మాణం జరగనుంది. మొత్తంగా దక్షిణాదికి సంబంధించి తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్రం అంగీకరించింది.

# ప్రతిష్టాత్మకంగా గోదావరి పుష్కరాలు

(మొదటి పేజీ తరువాయి)

6 జిల్లాల్లో 78 రోడ్ల మరమ్మతులు, పూర్తిగా దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణకై ఈ నిధులు కేటాయింపు జరిగినట్లు చెప్పారు. తూర్పు ,పశ్చిమ గోదావరి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, పోలవరం, ఏలూరు జిల్లాల్లో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.
రూ. 300 కోట్ల నిధులుతో దాదాపు 431 కి.మీ మేర స్టేట్ హైవే జిల్లా ప్రధాన రోడ్ల అభివృద్ధి జరుగుతుందన్నారు. స్టేట్ హైవే లకు సంబంధించి 275 కి.మీ మేర 41 రోడ్ల పనులకు రూ.185.75 కోట్ల నిధులు , జిల్లా ప్రధాన రహదారులు సంబంధించి 155 కి.మీ మేర 37 రహదారులకు రూ. 114.25 కోట్ల నిధు లు కేటాయింపు జరిపినట్లు మంత్రి చెప్పారు. రూ. 300 కోట్ల నిధులతో గోదావరి తీరంలో 6 జిల్లాల్లో ఆర్ అండ్ బీ రోడ్ల రూపురేఖలు మారతాయని చెప్పారు. గోదావరి పుష్కరాలకు తరలివచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాల కల్పనే లక్ష్యంగా భారీగా ఈ నిధుల కేటాయింపు జరిగినట్లు తెలిపారు.

# ఏపీలో విద్యుత్ వాహనాలకు మరింత ప్రోత్సాహం




**తాడేపల్లి, మన జనప్రగతి, సెప్టెంబర్ 09:** ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, పర్యావరణ పరిరక్షణ పట్ల ఉన్న నిబద్ధతతో రాష్ట్రంలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని మరింతగా పెంచేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతోందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. 2024–29 సస్టైయినబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ ద్వారా విద్యుత్ వాహనాల తయారీదారులతో పాటు కొనుగోలుదారులకు కూడా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. విద్యుత్ ద్విచక్ర వాహనాలు, ఆటోలు, బస్సులు, రవాణా వాహనాలు, ట్రాక్టర్ల కొనుగోలుపై ఎక్స్‌షోరూమ్ ధరలో 5 శాతం వరకు రాయితీ కల్పించామని తెలిపారు. ఈ ప్రోత్సాహకం 2027 మార్చి వరకు వర్తిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో రిజిస్టర్ చేసుకునే విద్యుత్ వాహనాలకు ఐదేళ్లపాటు రోడ్ ట్యాక్స్ మినహాయింపు కల్పించడం ద్వారా ప్రజలు ఈవీల వైపు మళ్లేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఛార్జింగ్ మౌలిక వసతులను విస్తరించేందుకు తొలి 5,000 ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఖర్చులో 25 శాతం వరకు, గరిష్ఠంగా రూ.3 లక్షల వరకు ప్రోత్సాహకం అందిస్తున్నామని తెలిపారు. **దేశవ్యాప్తంగా ఈవీలకు పెరుగుతున్న ఆదరణ** దేశంలో విద్యుత్ వాహనాల విక్రయాలు వేగంగా పెరుగుతున్నాయని మంత్రి తెలిపారు. ఆగస్టులో దేశవ్యాప్తంగా సుమారు 2.98 లక్షల విద్యుత్ వాహనాలు విక్రయించబడటం, గత ఏడాదితో పోలిస్తే 52.9 శాతం వృద్ధి నమోదవడం ఈ రంగానికి పెరుగుతున్న ఆదరణకు నిదర్శనమన్నారు. మొత్తం వాహన మార్కెట్‌లో ఈవీల వాటా 9.5 శాతం నుంచి 12.3 శాతానికి పెరగడం భవిష్యత్ రవాణా వ్యవస్థలో విద్యుత్ వాహనాల ప్రాధాన్యతను తెలియజేస్తోందన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో 2 లక్షల విద్యుత్ ద్విచక్ర వాహనాలు, కనీసం 10 వేల త్రిచక్ర వాహనాలు, 20 వేల కొత్త విద్యుత్ కార్లను ప్రోత్సహించడంతో పాటు ప్రజా రవాణాలో ఈవీల వినియోగాన్ని విస్తరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రతి 30 కిలోమీటర్లకు ఒక విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్ అందుబాటులోకి తీసుకురావడం, ఈ–మొబిలిటీ నగరాల అభివృద్ధి, స్టార్టప్‌లకు ప్రోత్సాహం వంటి చర్యలు రాష్ట్రంలో పర్యావరణహిత రవాణా వ్యవస్థకు దోహదపడతాయని మంత్రి పేర్కొన్నారు. చంద్రబాబు నాయకత్వంతో ఆంధ్రప్రదేశ్‌ను ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగంలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు




**కర్నూలు బ్యూరో, మన జనప్రగతి, సెప్టెంబర్ 09:** కర్నూలు ఏ.క్యాంపులోని ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలలో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో నీటి కాలుష్యం ఏర్పడుతుందని, పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను వినియోగించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు ప్రాథమిక హక్కులు, కాలుష్య నివారణ, కార్మిక, వినియోగదారుల హక్కులతో పాటు లీగల్ సర్వీసెస్ టోల్‌ఫ్రీ నంబర్ 15100పై అవగాహన కల్పించారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రీజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ కుమార్ రెడ్డి పర్యావరణాన్ని కాపాడుతూ భక్తిని కొనసాగించేందుకు మట్టి విగ్రహాలను వినియోగించాలని కోరారు. అనంతరం జాతీయ పోషణ వారోత్సవాల్లో భాగంగా డాక్టర్ బాలస్వామి విద్యార్థులకు గుడ్డులోని పోషక విలువలను వివరించారు.కార్యక్రమంలో డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఏఈఈ రామకృష్ణ, జర్నలిస్టులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి




**కర్నూలు బ్యూరో, మన జనప్రగతి, సెప్టెంబర్ 09:–** యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటంతో పాటు వాటి వినియోగం, అక్రమ రవాణా వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలని సెట్కూర్ సీఈఓ డాక్టర్ కె. వేణుగోపాల్ సూచించారు.యువజన సర్వీసెస్‌సెట్కూర్ కర్నూలు, నంద్యాల ఆధ్వర్యంలో కర్నూలులోని ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (మైనారిటీ బాలుర)లో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ అధికారులు విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, అక్రమ కొనుగోలు, విక్రయాలు, సరఫరా, రవాణాపై చట్టపరమైన అంశాలను వివరించారు.డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్య, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం, భవిష్యత్ లక్ష్యాలపై దృష్టి సారించాలని అన్నారు. చెడు స్నేహాలు, ఒత్తిళ్లు, ప్రలోభాలకు లోనుకాకుండా సమస్యలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పంచుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ విక్రయాలు, సరఫరా లేదా రవాణాపై సమాచారం ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ లి1972లికు తెలియజేయాలని కోరారు.కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, సెట్కూర్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆరోగ్యం, సంక్షేమానికే ప్రాధాన్యత



**కర్నూలు బ్యూరో, మన జనప్రగతి, సెప్టెంబర్ 09:–** పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. రాష్ట్రీయ ఏకతా దివస్ సందర్భంగా కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో జెమ్‌కేర్ కామినేని హాస్పిటల్స్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఎస్పీ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అనారోగ్యాన్ని ముందుగానే గుర్తించేందుకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కనీసం ఏడాదికి ఒకసారి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చన్నారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శిబిరంలో పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు కలిపి 254 మందికిలి బీపీ, బ్లడ్ షుగర్, రక్త పరీక్షలు, లిపిడ్ ప్రొఫైల్, ఈసీజీ, 2డీ ఎకో, ఊపిరితిత్తుల సామర్థ్యం, ఎముకల సాంద్రత, వినికిడి పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ఆరోగ్య సలహాలు అందించడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అనంతరం వైద్య బృందాన్ని ఎస్పీ శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, ఆసుపత్రి సీఈఓ చంద్రశేఖర్, వైద్యులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టాన్ని అతిక్రమిస్తే బైండోవర్ కేసులు తప్పవు: ఎస్ఐ డి. జగదీశ్వర్ రెడ్డి



**లింగాల, మన జనప్రగతి, సెప్టెంబర్ 09:–** చట్టాన్ని అతిక్రమించి ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని లింగాల ఎస్ఐ డి. జగదీశ్వర్ రెడ్డి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ సిల్కే నచ్చికేత్ విశ్వనాథ్, పులివెందుల డీఎస్పీ బి. మురళి, రూరల్ సీఐ కే. శాంతిలాల్ ఆదేశాల మేరకు ప్రజల రక్షణ కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.మండలంలోని లోపట్నూతల గ్రామానికి చెందిన రెండు కుటుంబాలు తరచూ గొడవలకు పాల్పడుతుండటంతో గత ఫిబ్రవరిలో కేసు నమోదు చేసి, ఇరువురిని ఏడాది పాటు మంచి ప్రవర్తనతో మెలగాలని బైండోవర్ చేసినట్లు చెప్పారు. అయితే వారిలో గుమ్మన స్వాతి మరో క్రిమినల్ కేసులో నిందితురాలిగా ఉండి బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించడంతో విషయాన్ని ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్, తహసీల్దార్ రామచంద్రుడి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.దీంతో బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన స్వాతికి రూ.50 వేల జరిమానా విధించగా, ఆమె ఆ మొత్తాన్ని ప్రభుత్వానికి చెల్లించినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రజలు చట్టాన్ని అతిక్రమించి వ్యవహరించకుండా శాంతిభద్రతలకు సహకరించాలని ఆయన సూచించారు.

# పెద్దహుల్తీ గ్రామానికి త్రీ ఫేసెస్ విద్యుత్ సరఫరా చేయాలి: సిపిఐ

**పత్తికొండ మన జనప్రగతి సెప్టెంబర్ 09:–** పెద్దహుల్తీ గ్రామానికి త్రీ ఫేసెస్ విద్యుత్ సరఫరా చేయాలితాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి . సిపిఐపెద్దహుల్తీ గ్రామానికి త్రీ ఫేసెస్ విద్యుత్ లైన్‌ను వెంటనే అందుబాటులోకి తీసుకువచ్చి గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని సిపిఐ మండల కార్యదర్శి యు. కారుమంచి, సిపిఐ సీనియర్ నాయకులు కారన్న, వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం విద్యుత్ శాఖ ఏఈని కలిసి సమస్యను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తికొండఆదోని రోడ్డులోని ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయం సమీపంలో ఉన్న బోర్ నుంచి పెద్దహుల్తీ గ్రామానికి తాగునీరు సరఫరా అవుతోందన్నారు. అయితే గ్రామంలో త్రీ ఫేసెస్ విద్యుత్ సరఫరా లేకపోవడంతో బోర్‌ను సక్రమంగా నిర్వహించలేక తాగునీటి సమస్య



ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.జూటూరు, చిన్నహుల్తీ, పెద్దహుల్తీ గ్రామాలకు ఒకే ఫీడర్ ఉన్నప్పటికీ, జూటూరు, చిన్నహుల్తీ గ్రామాలకు త్రీ ఫేసెస్ విద్యుత్ లైన్ పూర్తి చేసిన అధికారులు పెద్దహుల్తీ గ్రామానికి మాత్రం గ్రామం బయటివరకు లైన్ తీసుకొచ్చి, గ్రామంలోకి తీసుకురాకుండానే పనులను నిలిపివేయడం అన్యాయమని వారు మండిపడ్డారు.త్రీ ఫేసెస్ విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల తాగునీటి సమస్యతో పాటు రైతులు, గ్రామ ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తక్షణమే పెద్దహుల్తీ గ్రామంలోకి త్రీ ఫేసెస్ విద్యుత్ లైన్‌ను పూర్తి చేసి విద్యుత్ సరఫరా అందించాలని, తద్వారా తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే గ్రామ ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సిపిఐ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పెద్దహుల్తీ శాఖ కార్యదర్శి సిద్దలింగప్ప, సిపిఐ మండల సహాయ కార్యదర్శి గిడ్డయ్య, సిపిఐ సీనియర్ నాయకులు మాదన్న, రాజప్ప, ఉపేంద్ర, వెంకటస్వామి, నరసింహులు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు పెన్నా నదికి కనిపించని నీటి జాడ

## శ్రీశైలం జలాశయం నుంచి చెన్నై నగరానికి త్రాగునీరు ప్రశ్నార్థకమే

**చెన్నూరు ,మన జనప్రగతి ,సెప్టెంబర్ 09:–** శ్రీశైలం జలాశయంలో 870 అడుగులు నీరు ఉన్నప్పటికీ పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుంచి కుందు పెన్నా నదులకు త్రాగునీరు అందని పరిస్థితి ఏర్పడింది, గత పది రోజులుగా మరోసారి చెన్నూరు వద్ద పెన్నా నది ఎడారిలా మారి నీటి జాడ కనిపించడం లేదు, గత నెలలో మైలవరం కుందు నుంచి త్రాగునీటి కోసం వదిలిన నీరు పది రోజులు పాటు కూడా పెన్నా నదిలో ప్రవహించలేదు, ప్రస్తుతం మరోసారి పెన్నా నది ఎండిపోయింది, శ్రీశైలం జలాశయం నుంచి తమిళనాడు రాష్ట్రానికి చెన్నై తాగునీటి అవసరాలకు నీరు అందించవలసి ఉంది, ఇందుకు సంబంధించి తమిళనాడు ఉమ్మడి రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ మధ్య నీటి



ఒప్పందం ఉంది, పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుంచి కుందు నదికి మళ్లించి అక్కడ నుంచి నంద్యాల కడప జిల్లాలో ప్రవహిస్తూ పెన్నా నదిలో కలుస్తుంది, అక్కడ నుంచి ఆదినీయపల్లి ఆనకట్ట చెన్నూరు సిద్ధవటం మీదుగా సోమశిల జలాశయంలోకి నీటి మళ్లిస్తారు, సోమశిల జలాశయం నుంచి కండలేరు జలాశయంలోకి నీటిని మళ్లీ ఇస్తారు, కండలేరు నుంచి చెన్నై నగరానికి త్రాగునీరు సరఫరా అవుతుంది, ఒక్క చెన్నై నగరానికి త్రాగునీరు కాకుండా నెల్లూరు జిల్లా చిత్తూరు జిల్లాలో వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుంది, ఎలినావ ప్రభావంతో రాయలసీమలో వర్షా లు లేకపోవడం చెరువులు నదులు ఎండిపోయాయి, శ్రీశైలం జలాశయంలో 870 అడుగులు నీరు ఉన్నప్పటికీ నంద్యాల కడప నెల్లూరు జిల్లాలకు త్రాగునీరు వదలడం లేదు, ఇటీవల పోతిరెడ్డిపాడు నుంచి త్రాగునీటి అవసరాలకు కుందూ నదికి నీరు వదిలినప్పటికీ నీరు చేరడం లేదు , కుందూ నది నుంచి వస్తున్న నీరు వల్లూరు మండలం ఆది నిమ్మాయపల్లి పెన్నా నది ఆనకట్ట వద్దకు చేరుకుంది, త్రాగునీటి అవసరాల కోసం 4 వందలు క్యూషకులు నీరు వదిలినప్పటికీ పెన్నా నదిలో ఇసుక కోసం తవ్విన గుంతల్లో వచ్చిన నీరంతా చేరిపోతున్న ది, ఇష్టా నుసారంగా పెన్నా నదిలో ఇసుక గుంతలు తవ డంవలన నీటి ప్రవాహానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి,

# పులివెందులలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- రహదారి ఆక్రమణలు, అక్రమ పార్కింగ్‌లపై పోలీసుల ఉక్కుపాదం
- అర్బన్ సీఐ పురుషోత్తమ రాజు, ట్రాఫిక్ సీఐ ప్రసాద్ రావు

**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 09:–** పులివెందుల పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు పోలీసులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. పట్టణ సీఐ పురుషోత్తమరాజు,ట్రాఫిక్ సీఐ ప్రసాదరావు,ట్రాఫిక్ ఎస్సైలు యుగంధర్,అర్బన్ మధుసూదన్ సిబ్బందితో కలిసి పూలంగళ్ల సర్కిల్ నుంచి సెంట్రల్ బౌలేవార్డ్,వైఎస్సార్ సర్కిల్ వరకు ప్రధాన రహదారిపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.దుకాణాల పరిధిని దాటి సరుకులను ఫుట్‌పాత్‌లపై,రోడ్డుపైకి పెట్టి వ్యాపారాలు చేస్తున్న వ్యాపారులను పోలీసులు తీవ్రంగా





హెచ్చరించారు. పాదచారులకు,వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.వెంటనే ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు.అక్రమ పార్కింగ్,వాహనదారులకు అవగాహన రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలను పార్క్ చేయకూడదని వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్,వాహన పత్రాలు కలిగి ఉండాలన్నారు.మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తాం అని అన్నారు.ట్రాఫిక్ నిబంధనలను పదేపదే ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు జరిమానాలు విధిస్తాం అని పట్టణంలో ట్రాఫిక్ సజావుగా సాగేందుకు, ప్రమాదాల నివారణకు ప్రజలు, వ్యాపారులు పోలీసు శాఖకు సహకరించాలని అధికారులు కోరారు.ఈ తనిఖీల్లో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యను మించిన ఆస్తి లేదు

- నెల్లూరులో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ
- 16న లోకేష్ చేతుల మీదుగా ఆర్ఎస్ఆర్, డిఎస్ఆర్ పాఠశాలల ప్రారంభం



**నెల్లూరు, మన జనప్రగతి, సెప్టెంబర్ 09:–** విద్యను మించిన ఆస్తి లేదని, పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు సిటీలో ఆధునీకరిస్తున్న ఆర్ఎస్ఆర్, డిఎస్ఆర్ ప్రభుత్వ పాఠశాలల పనులు చివరి దశకు చేరుకున్నాయని, ఈ నెల 16న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.బుధవారం మంత్రి నారాయణ తన కుమార్తె షరణితో కలిసి పాఠశాలల పనులను పరిశీలించి, ఈ నెల 15లోపు మిగిలిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నెల్లూరు సిటీలోని 15 ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి కార్పొరేట్ స్థాయి విద్య, వసతులు కల్పిస్తామని తెలిపారు. వీఆర్‌సీ పాఠశాలను ఇప్పటికే ఆధునీకరించామని, అక్కడ సీటు కోసం సుమారు 5 వేల మంది పేద విద్యార్థులు పోటీ పడటం ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమన్నారు.వక్ఫ్ బోర్డు స్థలంలో సుమారు రూ.20 కోట్లతో అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం కొనసాగుతోందని, తదుపరి దశలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ హైస్కూళ్లను కూడా ఆధునీకరిస్తామని చెప్పారు. విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని మంత్రి పేర్కొన్నారు.పనుల పరిశీలన సందర్భంగా డిఎస్ఆర్ హైస్కూల్‌లో విద్యార్థులతో కలిసి మంత్రి నారాయణ బాస్కెట్‌బాల్ ఆడి సందడి చేశారు. చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు మూడేళ్లు... పులుగోరు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన

**తిరుపతి, మన జనప్రగతి సెప్టెంబర్ 09:–** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును గత వైసిపి ప్రభుత్వ హయాంలో అక్రమంగా అరెస్టు చేసి మూడు సంవత్సరాలు పూర్తి అయిందని తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు మురళీ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం అక్రమ అరెస్టు నిరసిస్తూ పులిగోరు మురళీకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో బైరాగి పట్టెడలో ఆయన ఇంటి వద్ద నిజం గెలిచింది కార్యక్రమాన్ని నిర్వహించి కొవ్వొత్తులను వెలిగించి న్యాయం గెలిచిందంటూ పేర్కొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కొత్త వైసిపి ప్రభుత్వ పాలనలో అరాచకాలు అన్ని ఇన్ని కావని, ప్రజాధనాన్ని జగన్మోహన్ రెడ్డి అండ్ టీం లూటీ చేశారని ఆరోపించారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో పాలన రాష్ట్రంలో చాలా దారుణంగా ఉండేదని అక్రమ కేసులు ఇష్టానుసారంగా పెట్టి రాక్షస ఆనందాన్ని పొందరన్నారు. చంద్రబాబు పై అక్రమ కేసు పెట్టి అర్ధరాత్రి అరెస్టు చేశారని, 53 రోజులు జైలు జీవితం గడపారని పేర్కొన్నారు. రాజకీయ చరిత్రలో ఎంతో విలువల కలిగిన నాయకుడు చంద్రబాబు అని, అలాంటి గొప్ప నేత అక్రమ అరెస్టును దేశ ప్రజలందరూ తీవ్రంగా ఖండించడంతోపాటు నిరసనలు చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ నేత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ల నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి లో దూసుకుపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు హేమంత్ యాదవ్, జలపోతు చంద్రశేఖర్ రెడ్డి, దొడ్డా రెడ్డి రామకృష్ణారెడ్డి, గంజి సుధాకర్ రెడ్డి, నాగ ప్రతాప్, దేవ ఆచార్య, మునిరాజా, సూరి, నారాయణరెడ్డి, ముని కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూర్య మోటార్స్ కెనెటిక్ బైకులు అందుబాటులోకి




**కడప మన జనప్రగతి సెప్టెంబర్ 09:–** కడప నగరంలోని అప్సర సర్కిల్లో సూర్య మోటార్స్ ఎలక్ట్రికల్ ఓల్టేజ్ షోరూమ్ ను ప్రొప్రైటర్ కే .సురేష్ బాబు ఆధ్వర్యంలో డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వీర్రాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ పరిరక్షణ లో భాగంగా పెట్రోల్ ,డీజిల్ వలన రోజురోజుకు వాతావరణం వేడెక్కుతుందని తెలిపారు. వాటిని తగ్గించడానికి ప్రభుత్వం ఎలక్ట్రికల్ వోల్టేజ్ కేనాటిక్ స్కూటర్లను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ స్కూటర్స్ విద్యార్థులకు, వృద్ధులకు, యువకులకు, మహిళలకు, సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ లో భాగంగా వెహికల్స్ ను 24 గంటల లోపల రిజిస్ట్రేషన్ చేపించుకోవచ్చని తెలిపారు. కేనటిక్ వెహికల్ కావాల్సినవారు 9848531326 ప్రజలందరూ ఇలాంటి వెహికల్ ఉపయోగించుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉట్టి విజయ్ కుమార్, అబ్దుల్ ఖాదర్, ప్రసన్నకుమార్, చరణ్ సాయి, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులపై నిర్బంధం, అక్రమ కేసులు ఆపాలి



**కాకినాడ,మన జనప్రగతి సెప్టెంబర్ 09:–** ఉద్యోగాల కోసం శాంతియుతంగా ధర్నా చేస్తున్న నిరుద్యోగులపై పోలీసులు నిర్బంధం విధించడం, వారికి మద్దతుగా నిలిచిన ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు, విద్యార్థులకు నోటీసులు జారీ చేయడం సరికాదని వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి అన్నారు. ధర్నాలో పాల్గొన్న 20 మందికి పైగా విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, తమ హక్కుల కోసం ఆందోళన చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు.నిరుద్యోగులకు పోటీ పరీక్షలకు శిక్షణ అందిస్తున్న శ్యామ్ కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు జి. శ్యామ్పై కేసు నమోదు చేయడాన్ని కూడా ఆమె ఖండించారు. పేద, మధ్యతరగతి మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న సంస్థను రాజకీయ వివాదాల్లోకి లాగడం, హాస్టల్పై అనుమతి లేకుండా దాడి చేయడం సరికాదని నాగమణి పేర్కొన్నారు.

# కలికిరిలో స్వర్ణ గ్రామ సచివాలయాలు ప్రారంభం



**కలికిరి, మన జనప్రగతి, సెప్టెంబర్ 09:–** కలికిరి మండలం పారపట్ల, గుండ్లూరు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన స్వర్ణ గ్రామ సచివాలయ భవనాలను పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం బలోపేతం చేస్తోందన్నారు. నూతన భవనాల్లో అన్ని సౌకర్యాలు కల్పించామని, సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలను అర్హులకు చేరేలా పనిచేయాలని సూచించారు.స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి స్వర్ణ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. పీలేరు నియోజకవర్గంలోని పెండింగ్ సచివాలయ భవనాలను త్వరలో పూర్తి చేసి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మండల అధికారులు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వినాయకుని నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన డిఎస్పీ

**చిట్వేలి మన జనప్రగతి సెప్టెంబర్ 09:–** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు రేణిగుంట డిఎస్పీ శ్రీనివాస రావు, రైల్వే కోడూరు గ్రామీణ పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తో కలసి బుధవారం మండలంలోని యల్లమరాజు చెరువును సందర్శించి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ వినాయకుని నిమజ్జనం రోజున ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తుల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, బందోబస్తు తదితర అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. భక్తులు పోలీసు శాఖ సూచనలు పాటిస్తూ ప్రశాంతంగా వినాయకుని నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని డిఎస్పీ శ్రీనివాసా రావు కోరారు.చిట్వేలి, ఓబులవారి పల్లి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్లు వినోద్ కుమార్, సుజన్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి

**● రామాపురం ఎస్ఐ శివకుమార్**



**రామాపురం మన జనప్రగతి సెప్టెంబర్ 09:–**వినాయక చవితి మండపాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి అని రామాపురం ఎస్సై శివకుమార్ తెలిపారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశానుసారం వినాయక చవితిచేసే నిర్వాహకులు ముందుగా సంబంధిత శాఖల నుంచి అనుమతులు పొందాలని ఆయన సూచించారు. విద్యుత్ శాఖ, ఫైర్ డిపార్ట్మెంట్, మైక్/లౌడ్స్పీకర్ అనుమతులు తప్పనిసరి అని అనుమతులు లేకుండా మండపాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.శాంతిభద్రతలకు, ట్రాఫిక్కు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు.వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు క్రింది పోలీస్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న మండపాలకు మాత్రమే అనుమతి ఉంటుందని అన్నారు. మండపాల వద్ద డీజేలకు ఆర్కెస్ట్రా లకు అనుమతి లేదని . నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.ప్రతి వినాయక్త మండపం వద్ద సీసీటీవీకెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఉత్సవాల సమయంలో మద్యం సేవించి అల్లర్లు, గొడవలు లేదా ఇతర అవాంఛనీయ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి వినాయక చవితి వేడుకలను సంతోషంగా. శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోండి



**చిట్వేలి మన జనప్రగతి సెప్టెంబర్ 09:–** విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండి ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని చిట్వేలి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్. వినోద్ కుమార్ సూచించారు. చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8, 9, 10 వ తరగతి విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు వినియోగించమని ప్రోత్సహించినా, విక్రయించినా, సరఫరా చేస్తున్నట్లు తెలిసినా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. చిట్వేలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. గంజాయి వినియోగం వల్ల గొంతు, ఊపిరితిత్తులకు తీవ్రమైన హాని కలగడంతో పాటు, దీర్ఘకాలంలో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీసే ప్రమాదం ఉందని తెలిపారు. గంజాయి సేవించడం వల్ల మానసిక ఒత్తిడి, ఆందోళన, ఏకాగ్రత తగ్గడం, జ్ఞాపకశక్తి పై ప్రభావం, ప్రవర్తనలో మార్పులు వంటి అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని విద్యార్థులకు వివరించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడటం వల్ల విద్య, ఆరోగ్యం, కుటుంబ జీవితం, భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని సూచించారు. కార్యక్రమంలో హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సోఫియా, పాఠశాల ఎన్సిసి ఉపాధ్యాయులు పసుపుల రాజశేఖర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ భారీలోకి చేరికలు


**- కండువా కప్పి స్వాగతించిన ప్రముఖ నాయకులు**



**శేరిలింగంపల్లి మన జన ప్రగతి సెప్టెంబర్ 09:–**భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వెంకటేశ్వర నగర్ డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్ ఆధ్వర్యంలో 50 మంది యువకులు భారతీయ జనతా పార్టీ లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శేరిలింగంపల్లి మాజీ శాసన సభ్యులు బిక్షపతి యాదవ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 ఏళ్లు పాలించిన బి.ఆర్.ఎస్, 3 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అబద్ధపు హామీలు ,మాయ మాటలు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని, దేశంలో మరియు రాష్ట్రంలో బీజేపీకి ప్రజల మద్దతు నానాటికీ పెరుగుతోందని, నిరుపేదల సంక్షేమం, దేశ భద్రత, సుపరిపాలన ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని , పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తల రాకతో మన పార్టీ క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నామని, కొత్తగా చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీలో తగిన గుర్తింపు, గౌరవం లభిస్తాయని , మనమంతా కలిసికట్టుగా రాబోయే రోజుల్లో సీఎంసీ ఎన్నికల్లో మెజారిటీ సీట్ల లో బీజేపీ పార్టీ విజయమే లక్ష్యంగా శ్రమించాలని పిలుపునిచ్చారు , బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీని మరింత బలోపేతం చేయడానికి మరియు ప్రజల సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేయాలని పేర్కొన్నారు.పార్టీలో చేరిన వారు సూర్య, సునీత్ ,ఉదయ్ ,అభిషేక్, రామ్, దుర్గేష్, అశోక్ ,నిఖిల్ , సంతోష్ ,సత్యా, రోహిత్ విశాల్, ఉమేష్ వారి బృందంఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, రాజిరెడ్డి, శ్రీకాంత్ యాదవ్, నరేష్ ,రవికుమార్, విజయ్, నరేందర్ ,కరణ్ ,సంపత్ కుమార్, ప్రశాంత్, కవిత, వీరేశ్ యాదవ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువలో గ్రావిల్ తొలగించాలి

**- నాలుగు రోజుల్లో తొలగించకపోతే నోటీసులు: పంచాయతీ కార్యదర్శి**



**సిద్ధవటం, మన జనప్రగతి, సెప్టెంబర్ 09:–** కడపచెన్నై జాతీయ రహదారిపై సిద్ధవటం మండలం మాధవరం1 పంచాయతీ పరిధిలోని పార్వతిపురం సమీపంలో డ్రైనేజీ కాలువలో దుకాణదారులు వేసిన గ్రావిల్ను తొలగించాలని ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి నాన్సీ సూచించారు. మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి ఆదేశాల మేరకు బుధవారం ఆమె దుకాణదారులకు అవగాహన కల్పించారు. డ్రైనేజీ కాలువలో గ్రావిల్ పేరుకుపోవడంతో మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వస్తోందని తెలిపారు. దుకాణదారులు స్వచ్ఛందంగా నాలుగు రోజుల్లోపు అడ్డంకులను తొలగించకపోతే నోటీసులు జారీ చేసి, జేసీబీ యంత్రంతో గ్రావిల్ను తొలగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# టిడిపిడోర్ టు డోర్ కార్యక్రమం



**రామాపురం మన జనప్రగతి సెప్టెంబర్ 09:–**టిడిపి డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా రామాపురం మండలంలోని సుద్దమల్ల గ్రామంలో గౌరవనీయులైన రవాణా యువజన మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా రామాపురం మండలం భయ్యా రెడ్డి గారి పల్లె సుద్దమాల గ్రామం, చింతల వాండ్ల పల్లె లో 44వ బూతు నందు టిడిపి నాయకులు చింతల విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు సంవత్సరాల అభివృద్ధి సంక్షేమంపై కూటమి ప్రభుత్వం లో భాగంగా పోలింగ్ బూత్ నెంబర్ 44 లో కరపత్రాలు పంపిణీ చేసి కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి విజయాలను వివరించి వీటిని ప్రజలకు వివరించారు కార్యక్రమ పర్యవేక్షణకు ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లిండ్ల మహేష్ వెళ్లి అలాగే గ్రామంలో నాయకులతో కలిసి కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో జయచంద్ర రెడ్డి, మోహన, వెంకటసుబ్బయ్య, వెంకటసుబ్బమ్మ, జయమ్మ, వెంకటరామిరెడ్డి,వీర నాగిరెడ్డి, సుబ్బరాయుడు, పార్వతమ్మ ,నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు వెంకట కళ్యాణికి సన్మానం



**రామాపురం మన జనప్రగతి సెప్టెంబర్ 09:**మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గాలం గుండ్ల పల్లె నందు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ 2027 జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు తీసుకున్న శ్రీమతి పి వెంకట కళ్యాణికి గాలం గుండ్ల పల్లె గ్రామస్తులు మరియు మండల విద్యాశాఖ అధికారి ల సమక్షంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణుడు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో విద్యాబోధనను చేయడంలో శ్రీమతి కళ్యాణి చేసిన సేవకు గాను ప్రభుత్వం వారు గుర్తించి ఈ సంవత్సరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నిక చేశారని తెలియజేశారు. ఎంఈఓ 2 జయచంద్ర మాట్లాడుతూ కళ్యాణి విద్యాబోధనలో నిష్ణాతురాలుని కొనియాడారు మంచి టీచర్లను ప్రభుత్వం ఎప్పుడూ గుర్తిస్తుందని ప్రధానోపాధ్యాయులు జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు ఈ సమావేశంలో మాజీ ఎమ్మార్పీ విశ్వనాధ మాట్లాడుతూ కళ్యాణి మేడం గతంలో రామాపురం మండలంలోని బీసీ కాలనీ పాఠశాలలో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నదని మరలా ఇప్పుడు ఎంపీపీ ఎస్ గాలం గుండ్ల పల్లెలో మంచి పేరు తెచ్చుకున్నదని కొనియాడారు . ఈ సమావేశంలో సహచర ఉపాధ్యాయురాలు శ్రీమతి రెడ్డమ్మ గాలగుండ్లపల్లి గ్రామస్తులు స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీమతి శైలజ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం



**చిట్వేలి మన జనప్రగతి సెప్టెంబర్ 09: –** గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని, మౌలిక వసతుల కల్పనకు తాము ప్రాధాన్యత ఇస్తామని రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ బాధ్యులు, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. ఓబులవారిపల్లి మండలం బాలిరెడ్డిపల్లి పంచాయతీలో నూతన విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణ పనులకు యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులతో కలసి ఆయన భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సబ్స్టేషన్ అందుబాటులోకి రావడంతో బలిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. వ్యవసాయంపై ఆధారపడిన రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందుతుందని, గత కొంతకాలంగా వేధిస్తున్న లో–వోల్టేజ్, తరచూ విద్యుత్ అంతరాయాల సమస్యలకు ఇది శాశ్వత పరిష్కారంగా నిలుస్తుందని అన్నారు. ప్రజలు, రైతుల సౌకర్యార్థం సబ్స్టేషన్ నిర్మాణ పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలకు కట్టుబడి పూర్తి చేయాలని అధికారులను కోరారు. తమ ప్రాంతంలో విద్యుత్ కష్టాలు తీర్చేందుకు చొరవ చూపిన ముక్కా రూపానంద రెడ్డి నాయకత్వంపై స్థానిక ప్రజలు, రైతాంగం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేకనాపురంలో పోలీసుల ఫుట్ పెట్రోలింగ్

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు**



**సిద్ధవటం, మన జనప్రగతి, సెప్టెంబర్ 09:–** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిద్ధవటం ఎస్ఐ హారిక, పోలీసు సిబ్బంది మంగళవారం రాత్రి నేకనాపురం గ్రామంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో నేరుగా మాట్లాడిన పోలీసులు మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ కార్యకలాపాలు, అసాంఘిక శక్తుల కదలికలపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, వినాయక చవితి, గణేష్ నిమజ్జనం నేపథ్యంలో ప్రజలు సంయమనం పాటించి, ఎలాంటి వివాదాలు, ఘర్షణలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్ను మరింత బలోపేతం చేస్తూ ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

మనజనప్రగతి

10- 09 - 2026

# రక్తదానం మానవతా విలువలకు ప్రతీక

**● కే.ఓ.ఆర్.ఎం ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం**




**కడప, మన జన ప్రగతి సెప్టెంబర్ 09:–** రక్తదానం అనేది కేవలం ఒక సేవా కార్యక్రమం మాత్రమే కాదని, మానవతా విలువలను చాటే గొప్ప సామాజిక బాధ్యత అని కే.ఓ.ఆర్.ఎం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ ఎస్ లలిత రెడ్డి అన్నారు. కడప మరియు అన్నమయ్య జిల్లల స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా రక్త వారోత్సవాలు ఆరవ రోజు కడప సమీపంలో ఉన్నటువంటి కే.ఓ.ఆర్.ఎం ఇంజనీరింగ్ కళాశాలలో జే.బీ.వీ.ఎస్. మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ యువతలో సేవా భావం, నైతిక విలువలు పెంపొందించడంలో రక్తదానం వంటి కార్యక్రమాలు ఎంతో ముఖ్యమైనవని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల చైర్మన్ ఎస్ వెంకట శివారెడ్డి మాట్లాడుతూ మన సమాజంలో ఒకరికి రక్తం అవసరం వచ్చినప్పుడు అండగా నిలవడం మన నైతిక బాధ్యత అని, మనం ఇచ్చే రక్తం ఎవరి జీవితాన్ని కాపాడుతుందో తెలియకపోయినా, ఆ రక్తం ద్వారా ఒక ప్రాణం నిలబడుతుందనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి సిద్దేశ్వర రావు మాట్లాడుతూ యువత రక్తదానాన్ని సేవా కార్యక్రమంగా కాకుండా మానవతా బాధ్యతగా భావించాలనీ మరియు విద్యార్థుల్లో సామాజిక స్పృహను పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జేబీవీఎస్ ది ప్రిజర్వర్ సేవా సమితి వ్యవస్థాపకుడు మద్దేపల్లి అశోక్ మాట్లాడుతూ రక్త వారోత్సవాల్లో భాగంగా వరుసగా రక్తదాన శిబిరాలను నిర్వహించడం ద్వారా రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, జేబీవీఎస్ సంస్థ సభ్యులు, కళాశాల విద్యార్థి రక్తదాతలు పెద్ద ఎత్తున రక్తదానం చేసి దిగ్విజయం చేశారు.

# టీనేజ్ గర్భధారణను నివారిద్దాం

**- ఆరోగ్యకరమైన భవిష్యత్తును ఇస్తాం: డాక్టర్ కే వినయ్ కుమార్ రెడ్డి**



**చెన్నూరు ,మన జనప్రగతి, సెప్టెంబర్ 09:–**టీనేజీ గర్భధారణను నివారిద్దాం ఆరోగ్యకరమైన భవిష్యత్తును ఇస్తామని చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు, చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అరుంధతి నగర్ లో అంగన్వాడీ కేంద్రం నందు బుధవారం టీనేజీ గర్భధారణ ను నివారిద్దాం అనే నినాదంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి గర్భవతులు చిన్నపిల్లల తల్లిదండ్రులు హాజరయ్యారు, ఈ సందర్భంగా డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ టీనేజ్ అమ్మాయిల ఆరోగ్య సమస్యల గురించి గర్భధారణ వల్ల కలిగే ప్రభావాలు గురించి తెలియ చేశారు, తల్లికి బిడ్డకు ఆరోగ్య సమస్యలు మానసిక ఒత్తిడి ఆందోళన నైరష్యం ఆర్థిక సమస్యలు ఆధారపడి పరిస్థితి సమాజంలో అపద్దాలు ఒంటరితనము కుటుంబ సమస్యలు మొదలగు ఏర్పడతాయని తెలిపారు, టీనేజ్ గర్భ నిర్ధారణ నివారించడానికి మనము చేయవలసిన పని అవగాహన పెంపొందించడం తల్లిదండ్రులతో మాట్లాడడం బాధ్యతాయుత నిర్ణయాలు తీసుకోవడం చదువుకోవడం ముఖ్యం సరి అయిన నిర్ణయం తీసుకోవడం మంచి స్నేహితులను పెంపొందించుకోవడం ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం అని తెలిపారు, 15 సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారు వారు గర్భధారణ చేయడం వలన వచ్చే సమస్యల గురించి వివరించారు, పి ఎస్ సి ఎస్సీ ఈ లక్ష్మీదేవి మహిళా పోలీస్ కే సునంద హెల్త్ సూపర్వైజర్ సుబ్బరామయ్య ఏఎన్ఎం నర్మదా బాలపుల్లమ్మ ప్రసాదు ఆశ వర్కర్ అయ్యవారు అమ్మ అంగన్వాడి టీచర్ సుబ్బలచ్చమ్మ టీనేజ్ గర్భవతులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది,

## పండుగలను శాంతియుత వాతావరణంలో

# నిబంధనలకు లోబడి జరుపుకోవాలి

**● మున్సిపల్ కమిషనర్ ఎం.శివ తనుజ**





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 09:–** రాబోయే పండుగల నేపథ్యంలో పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వేడుకలు నిర్వహించుకోవడమే లక్ష్యంగా పులివెందుల మినీ సెక్రటేరియట్ సమావేశ మందిరంలో శాంతి కమిటీ (పీస్ కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో మున్సిపల్ కమిషనర్ ఎం.శివ తనుజ,డీఎస్పీ మురళీ నాయక్ పాల్గొని ఉత్సవ నిర్వాహకులకు ప్రజలకు కీలక మార్గదర్శకాలను జారీ చేశారు.ఉత్సవాల సందర్భంగా మండపాలు,విగ్రహాల ఏర్పాటుకు సంబంధిత పోలీసు,విద్యుత్,అగ్నిమాపక మరియు మున్సిపల్ శాఖల నుంచి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.అనుమతి లేని భారీ శబ్దాలు చేసే డీజే సౌండ్ సిస్టమ్‌లను వినియోగించకూడదని నిర్ణీత శబ్ద పరిమితులను పాటిస్తూ,సాధారణ మైక్ సెట్లను మాత్రమే నిబంధనల మేరకు,నిర్దేశిత సమయాల్లో ఉపయోగించాలన్నారు. ఆసుపత్రులు,విద్యాసంస్థలు,వయోవృద్ధులు ఉండే ప్రాంతాల్లో శబ్ద తీవ్రత లేకుండా జాగ్రత్త వహించాలని పండుగ దినాల్లో మరియు ఊరేగింపు నిర్వహించే ప్రధాన రహదారుల్లో ప్రత్యేక పారిశుధ్యడ్రైవ్‌లు నిర్వహిస్తామని తెలిపారు.ఊరేగింపు మార్గాల్లో వీధి దీపాలు (స్ట్రీట్ లైట్స్) సరిగ్గా ఉండేలా చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలకు తగలకుండా ముందస్తు చర్యలు చేపడతామని పేర్కొన్నారు.నిమజ్జన ప్రాంతాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి వసతి,లైటింగ్,మొబైల్ టాయిలెట్లు తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామన్నారు.ప్రజలందరూ పరస్పర సహకారంతో,మతసామరస్యాన్ని కాపాడుతూ పండుగలను ఆనందోత్సాహాల మధ్య, శాంతియుతంగా జరుపుకోవాలని కమిషనర్ పిలుపునిచ్చారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే శాఖాపరమైన కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

# చంద్రబాబు అరెస్టు రాజకీయ చరిత్రలో బ్లాక్‌డే: కొమర వెంకట నరసయ్య



**ఒంటిమిట్ట, మన జనప్రగతి, సెప్టెంబరు 09:** మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు భారత రాజకీయ చరిత్రలో ఒక బ్లాక్‌డేగా మిగిలిపోయిందని టీడీపీ సీనియర్ నాయకుడు కొమర వెంకట నరసయ్య అన్నారు. బుధవారం ఒంటిమిట్టలోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు అరెస్టుకు నిరసనగా దేశంలోని వందలాది నగరాలతో పాటు విదేశాల్లోని తెలుగు ప్రజలు స్వచ్ఛందంగా ఆందోళనలు చేపట్టారని తెలిపారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేకపోయినా చంద్రబాబును అప్పటి డీఐజీ కొల్లి రఘురామిరెడ్డి పోలీసు మాన్యువల్, చట్ట నిబంధనలకు విరుద్ధంగా అరెస్టు చేశారని ఆరోపించారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో అంగళ్లులో చంద్రబాబు బస్సు యాత్రపై జరిగిన రాళ్ల దాడిని టీడీపీ నేత మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తన అనుచరులతో సమర్థవంతంగా ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. చంద్రబాబుపై కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఆయనను అరెస్టు చేసి 53 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైలులో నిర్బంధించారని నరసయ్య ఆరోపించారు. ప్రజా వ్యతిరేక విధానాల కారణంగానే గత ప్రభుత్వం ప్రజల తిరస్కరణకు గురైందని అన్నారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# “పిల్లలకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి

**● కడప డీఎంహెచ్‌వో యుగంధర్**

**● మాధవరం-1లో ఇమ్యునైజేషన్ కార్యక్రమం తనిఖీ**



**సిద్ధవటం, మన జనప్రగతి, సెప్టెంబర్ 09:–** పిల్లలకు ప్రాణాంతక వ్యాధులు రాకుండా టీకాలు తప్పనిసరిగా వేయించాలని కడప జిల్లా డీఎంహెచ్‌వో యుగంధర్ తల్లిదండ్రులకు సూచించారు. బుధవారం సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామంలోని సచివాలయం-2 పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో నిర్వహించిన ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రతి బుధవారం, శనివారం పిల్లలు, గర్భిణులకు టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. పుట్టినప్పటి నుంచి రెండేళ్లలోపు పిల్లలకు 11 రకాల ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ కల్పించే టీకాలను నిర్ణీత సమయంలో వేయించాలన్నారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి టీకాలు పొందాల్సిన పిల్లలను గుర్తించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆరోగ్య ఉపకేంద్రాల్లో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో డీఐఓ ప్రవీణ్‌కుమార్, మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య, సూపర్‌వైజర్ రమణయ్య, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి: డీపీఓ రామచంద్ర

**● ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం పరిశీలన**





**సింహాద్రిపురం మన జనప్రగతి సెప్టెంబర్ 09:–** గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని వైఎస్సార్ కడప జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) రామచంద్ర అధికారులను ఆదేశించారు. సింహాద్రిపురం మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు.మండల కేంద్రం లోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్వహణ తీరుపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ గ్రామాల్లో తడి-పొడి చెత్త సేకరణ పక్కాగా జరగాలని,స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) పి.శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో ఎం.సురేశ్ కుమార్,పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# ఆకాశాన్నంటుతున్న ధరలు తగ్గించాలి




**పత్తికొండ, మన జనప్రగతి, సెప్టెంబర్ 09:–** నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించి సామాన్య ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పి. రామచంద్రయ్య డిమాండ్ చేశారు.సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం చదువుల రామయ్య భవన్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించి నాలుగు స్తంభాల కూడలిలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ బియ్యం, పప్పులు, వంటనూనె, పాలు, చక్కెర, కూరగాయల ధరలు పెరగడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర భారం పడుతోందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లభించకపోయినా, వినియోగదారులు అధిక ధరలు చెల్లించాల్సి వస్తోందని విమర్శించారు.పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి పప్పులు, వంటనూనె, చక్కెర తదితర నిత్యావసరాలను సబ్సిడీపై అందించాలని కోరారు. దళారులు, నిల్వదారుల అక్రమ నిల్వలను అరికట్టి ప్రజలకు ఉపశమనం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధరలు తగ్గే వరకు ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సీపీఐ జిల్లా, మండల నాయకులు, ఏఐటీయూసీ, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోషణ అభియాన్ వేడుకలు ఘనంగా ప్రారంభం

**ఆస్పరి, మన జనప్రగతి, సెప్టెంబర్ 09:** ఆస్పరి ప్రాజెక్ట్ ఐసీడీఎస్ కార్యాలయంలో 9వ పోషణ అభియాన్ వేడుకలను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలలు, గర్భిణీలు, బాలింతల్లో పోషకాహారంపై అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ సందర్భంగా సీడీపీఓ మద్దమ్మ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్యం, చిన్నారుల ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పోషణ అభియాన్ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించేలా వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు.అనంతరం వన్ స్టాప్ సెంటర్ సేవలపై కూడా అవగాహన కల్పించారు. గృహ హింస తదితర కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలకు తాత్కాలిక వసతి కల్పించడంతో పాటు కౌన్సెలింగ్ అందిస్తున్నట్లు తెలిపారు. పోషకాహారం, ఆరోగ్యం, మహిళా భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.

## నేరాలకు స్వస్తి పలకండి.. మంచి మార్గంలో నడవండి: 2వ పట్టణ ఎస్ఐ రాఘవేంద్రరెడ్డి



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్, మన జనప్రగతి, సెప్టెంబర్ 09:–** రౌడీషీటర్లు నేరాలు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ బాధ్యతాయుత పౌరులుగా మంచి మార్గంలో నడవాలని ప్రొద్దుటూరు రెండో పట్టణ ఎస్ఐ రాఘవేంద్రరెడ్డి సూచించారు.బుధవారం రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గతంలో చేసిన తప్పులను పునరావృతం చేయకుండా చట్టాన్ని గౌరవించాలని సూచించారు. గొడవలు, దాడులు, బెదిరింపులు, వివాదాల్లో జోక్యం చేసుకోవడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు.కుటుంబ బాధ్యతలను గుర్తించి ఉపాధిపై దృష్టి సారించాలని, సమస్యలు ఎదురైతే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్**

**ఘనంగా సన్మానించి వినతిపత్రం**

**అందజేసిన పులివెందుల తాలూకా నాయకత్వం**




**కడప మన జనప్రగతి సెప్టెంబర్ 09:–** సచివాలయ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి త్వరలోనే చిత్తశుద్ధితో కృషి చేస్తామని ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు,రాష్ట్ర జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్ భరోసా ఇచ్చారు.బుధవారం వైఎస్సార్ కడప జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయనను,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి.రమణను స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో పులివెందుల తాలూకా ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షుడు గజ్జల జగన్నాథ రెడ్డి నాయకత్వంలో ఉద్యోగులు,సచివాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగుల ప్రధాన సమస్యలను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు.దీనిపై స్పందించిన అలపర్తి విద్యాసాగర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం కడప జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సభకు పులివెందుల నుంచి ఉద్యోగులు భారీ ఎత్తున తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షుడు గజ్జల జగన్నాథ రెడ్డితో పాటు ట్రెజరర్ రామ గంగాధర్ రెడ్డి యాదవ్, ఉపాధ్యక్షులు వై.ప్రభు కుమార్,బి.శంకరయ్య, సచివాలయ సిబ్బంది గంగయ్య,సుగుణాకర్, సుధీర్ రెడ్డి,శ్రీనివాసులు, శివకృష్ణ,గిరి తదితరులు పాల్గొన్నారు.


మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
10- 09 - 2026



## రాజంపేటలో ప్రజలకు పోలీసుల అవగాహన

**రాజంపేట, మన జనప్రగతి, సెప్టెంబర్ 09:-** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు రాజంపేట పట్టణ సీఐ నాగార్జున ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలపై నేరాల నివారణ, దొంగతనాల నియంత్రణ, ఏటీఎం మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఏటీఎం పిన్, ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని, అపరిచితుల సహాయం తీసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. రానున్న వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసుల సూచనలు పాటించాలని సూచించారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, నేరాల నివారణకు ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

## గిరిజనులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయండి



**ఉరవకొండ మన జనప్రగతి సెప్టెంబర్ 09:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బుజ్జి రెడ్డిని అనంతపురం కలెక్టర్ ఆఫీస్‌లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే పురుషోత్తం మాట్లాడుతూ.. ఉరవకొండ నియోజకవర్గంలో ఉన్నటువంటి బాలికల గిరిజన గురుకుల పాఠశాలకు కనీసం సొంత భవనం లేకపోవడం చాలా దారుణమని తెలిపారు. బాలికల గిరిజన గురుకుల పాఠశాలకు వెంటనే సొంత భవనం కేటాయించాలని, అలాగే మౌలిక వసతులు కల్పించాలని కోరారు. దాంతో పాటు ఎస్టీ హాస్టళ్లలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, ఉరవకొండ నియోజకవర్గానికి ఏకలవ్య మోడల్ స్కూల్ మంజూరయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ చట్టంపై అవగాహన కల్పించడంతో పాటు గిరిజనులకు రావలసిన సబ్సిడీ లోన్లు వెంటనే మంజూరయ్యే విధంగా కృషి చేయాలని చైర్మన్ బుజ్జి రెడ్డిని సాకే పురుషోత్తం కోరారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ విజిల్స్ మానిటరింగ్ కమిటీ మాజీ మెంబర్ పోలా వీరాంజనేయులు పాల్గొన్నారు.

## నిజాయితీకి నిలువుటద్దం సీఎం చంద్రబాబు: మంత్రి సవిత



**అమరావతి, మన జనప్రగతి సెప్టెంబర్ 09:-** సీఎం చంద్రబాబునాయుడును 2023లో వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులో అరెస్టు చేసి 53 రోజులు జైలులో ఉంచిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. చంద్రబాబు రాజకీయ జీవితంలో ఎప్పుడూ అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని, చివరకు కోర్టుల తీర్పుతో నిజం గెలిచిందని పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఉద్యమించారని తెలిపారు. తప్పుడు కేసుల నుంచి చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వచ్చారని, రాజకీయాల్లో కక్షసాధింపులకు తావు ఉండకూడదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు. చంద్రబాబు అరెస్టు ఘటనను గుర్తు చేసుకుంటూ తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవిత ఆధ్వర్యంలో కూటమి నాయకులు, మహిళలు కొవ్వొత్తులు వెలిగించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఏపీ శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వరరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్షరాస్యత దినోత్సవ వారోత్సవాలు

**పులివెందుల టౌన్ మన జనప్రగతి సెప్టెంబర్ 09 :**ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టు ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసులు అధ్యక్షతన అంతర్జాతీయ అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా వివిధ కార్యక్రమాలలో భాగంగా అక్షరాస్యత ప్రతి ఒక్కరి హక్కు అని నేను విశ్వసిస్తున్నాను. చదువు విలువను ప్రతి ఒక్కరికీ తెలియజేస్తాను. నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు నా వంతు కృషి చేస్తాను. పిల్లలు, పెద్దలు అందరూ చదువుకునేలా ప్రోత్సహిస్తాను. విద్య ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడతాను. అందరికీ విద్య అందరికీ జ్ఞానం అనే లక్ష్యంతో ముందుకు సాగుతాను అని కళాశాల విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ యు శ్రీనిత, శ్రీనివాసులు రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి: పులివెందుల డీఎస్పీ మురళీ

### - డీజేలకు అనుమతి లేదు.. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 09:-**వినాయక చవితి పండుగను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని డీఎస్పీ మురళీ విజ్ఞప్తి చేశారు. పులివెందుల ఆర్డీవో కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తనూజతో కలిసి ఆయన పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణకు సంబంధించి పలు కీలక ఆదేశాలు,సూచనలు జారీ చేశారు. వినాయక మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా గణేష్ ఉత్సవ పోర్టల్‌లో వివరాలను నమోదు చేసుకుని,సంబంధిత శాఖల నుంచి ముందస్తు అనుమతులు పొందాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ వైరింగ్,అగ్నిప్రమాద నివారణ భద్రతా చర్యలు పక్కాగా చేపట్టాలని అత్యవసర వాహనాల (అంబులెన్స్,ఫైర్ ఇంజిన్ వంటివి) రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా మార్గాలను ఖాళీగా ఉంచాలన్నారు. నిమజ్జన ఊరేగింపుల్లో డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదు. నిబంధనలను ఉల్లంఘించి డీజేలను వినియోగిస్తే బాధ్యులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేడుకల సమయంలో మద్యం సేవించడం,గొడవలు సృష్టించడం లేదా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని నిమజ్జనం,ఊరేగింపు నిర్వహించే సమయం,మార్గాల వివరాలను నిర్వాహకులు ముందుగానే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు,మున్సిపల్ సిబ్బందితో పాటు వివిధ మతాల పెద్దలు,గణేష్ మండపాల నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ డ్రైవర్స్‌కి 24500 ఇవ్వాలని ఆర్‌డిఓకి వినతి



**రాయచోటి మన జనప్రగతి సెప్టెంబర్ 09:-** మున్సిపాలిటీ లో పని చేస్తున్న చెత్త తరలించే వాహన డ్రైవర్లకి 36 జీ ఓ అమలు చేసి వెంటనే 24500 రూపాయలు ఇవ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీవీ రమణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్ డి ఓ కార్యాలయం లో ఆర్ డి ఓ శ్రీనివాస్ ని కలసి డ్రైవర్ లకి 24500 ఇవ్వాలని కోరారు. వెంటనే ఆర్ డి ఓ గారు స్పందించి కమీషనర్ తో మాట్లాడి మీకు పెరిగిన జీతం వచ్చేలా చూస్తా నని హామీ ఇచ్చారు. అనంతరం జాయింట్ యాక్షన్ కమిటీ వారు విలేకరుల తో మాట్లాడుతూ గత ప్రభుత్వం తో పొట్లాడి మున్సిపల్ వర్కర్స్ 36 జీ ఓ సాధించుకున్నామని కానీ రాష్ట్రం లో అన్ని మున్సిపాలిటీల లో పెరిగిన వేతనం అమలు అవుతున్నా రాయచోటిలో నాటి నుండి నేటి వరకు జీ ఓ అమలు చేయడం లో అధికార యంత్రాంగం అలసత్వం వహిస్తున్నారని పేర్కొన్నారు. మరొక వైపు పాలక వర్గం లేకపోవడం కూడా టెక్నికల్ సమస్య గా ఉందని ఆర్ డి ఓ గారికి దృష్టికి తీసుకువెళ్ళమన్నారు. కాబట్టి ఇప్పటికయినా డ్రైవర్లకి పెరిగిన వేతనంఅమలు చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో కో కన్వీనర్ శేషాద్రిబాబు ఆంజనేయులు వెంకటేష్ చెన్నయ్య కృష్ణయ్య సురేష్ లు సీఐటీయూ నాయకులు రామాంజులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుధీర్ పాల్గొన్నారు

## నిరీషారెడ్డి జన్మదిన వేడుకలో పాల్గొన్న తులసి రెడ్డి



**వేంపల్లె మన జనప్రగతి సెప్టెంబర్ 09:-** వేంపల్లె కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మనమరాలు కుమారి తోపిరెడ్డి నిరీషా రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం వేంపల్లి లో ఘనంగా నిర్వహించారు. రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వేంపల్లి పాత గండి రోడ్డులో నాగమ్మ నగర్ లో ఉన్న మదర్ తెరిసా వృద్ధుల అనాధ పిల్లల ఆశ్రమంలో,రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న అమ్మ వృద్ధాశ్రమంలో అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అన్నదానం మహాదానమని నిరీష రెడ్డి జన్మదిన సందర్భంగా రెండు వృద్ధాశ్రమాల్లో తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అల్పాహారం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు పవన్ కుమార్ రెడ్డి,లక్ష్మీదేవి,లక్ష్మీ ప్రసాద్ రెడ్డి,దేవి ప్రియాంక, అనిల్ కుమార్ రెడ్డి,షణ్ముఖ రెడ్డి,వేదిక్ రెడ్డి,సరయు, కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు, వృద్ధాశ్రమ నిర్వాహకులు ఆల్ఫాన్స్ రెడ్డి, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్‌కు మూడేళ్లు..: నిజం గెలిచింది': నలకదొడ్డి టీడీపీ గ్రామ అధ్యక్షుడు రాజశేఖర్

**పత్తికొండ మన జనప్రగతి సెప్టెంబర్ 09 :-** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసి మూడేళ్లు పూర్తిటీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసి మూడేళు పూర్తయిందని నలకదొడ్డి టీడీపీ గ్రామ అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోనే నలకదొడ్డి గ్రామంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ. శాంబాబు,టిడిపి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు క్లస్టర్ వన్ ఇన్చార్జి బత్తిన లోకనాథ్,ఆదేశాల మేరకు గ్రామంలో కార్యకర్తలతో బత్తిన రాజశేఖర్ కలిసి నిజం గెలిచింది బ్యానర్ తో క్రోవతులు ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడేళ్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేటికీ అరెస్టు అయి మూడు సంవత్సరాలు పూర్తైయింది. ఈ సందర్భంగా 'నిజం గెలిచింది' పేరుతో పార్టీ కార్యాలయాలు,ఇళ్లు,బూత్ లెవల్‌లో దీపాలు వెలిగించాలని,బ్లాక్ డే పాటించాలని అధిష్ఠానం నిర్ణయించిందని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు గొడ్డలి పార్టీ రాజకీయ కక్ష సాధింపుల కోసం మూడేళ్ల క్రితం చంద్రబాబుని అక్రమ కేసులో నిర్బంధించింది సరిగ్గా నేటికీ మూడేళ్ళ అయినా సందర్భంగా 53 రోజులపాటు ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి మొత్తం 'నిజం గెలవాలి' అంటూ చంద్రబాబుకు మద్దతుగా నిలిచింది. చంద్రబాబు నిర్బంధం నుంచి విడుదలయ్యారు. అక్రమ కేసులన్నీ న్యాయస్థానాలు కొట్టేశాయి అని నిజం గెలిచింది. నాటి చీకటి రోజులను గుర్తు చేసుకుంటూ..తెలుగుజాతి మద్దతు తెలుపుతూ నిరసన కార్యక్రమాలు అభిమానులు చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సిద్ధం కావాలి: రాచమల్లు




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి సెప్టెంబర్ 09:-** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ప్రొద్దుటూరు పట్టణంలోని ఆయన స్వగృహంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్‌రెడ్డి, ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిశీలకుడు పూల శ్రీనివాసులురెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ కమిటీ జారీ చేసిన ఐడీ కార్డు విశిష్టత, దాని ప్రాధాన్యతను నాయకులు, కార్యకర్తలకు వివరించారు. పార్టీ కార్యకర్తలంతా ఐక్యంగా ఉంటూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని సూచించారు. తెలుగుదేశం ప్రభుత్వం, స్థానికంగా టీడీపీ పాలనలో చోటుచేసుకున్న వైఫల్యాలను ప్రజలకు వివరించి, వైఎస్సార్‌సీపీ విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అద్భుతంగా పనిచేస్తున్నారని వారు అభినందించారు. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడుతున్న కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తాము కొండంత అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పార్టీ శ్రేణులు అధైర్యపడకుండా ఐక్యతతో ముందుకు సాగాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని నేతలు సూచించారు. అనంతరం పలువురు నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను నేతల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో కొనసాగుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, మహిళా నేతలు, యువ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమిద్యాలలో ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఉట్ల మానోత్సవం



**ఉరవకొండ మన జనప్రగతి సెప్టెంబర్ 09:-**ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి చెందిన శ్రీ స్వామివారి ఉత్సవ విగ్రహాలతో అమిద్యాల గ్రామంలో ఉట్ల మానోత్సవాన్ని బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి వేడుకలలో భాగంగా గ్రామంలో ఈ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధల నడుమ కన్నులపండువగా చేపట్టారు. పెన్నహోబిలం క్షేత్రం నుండి ఆగమశాస్త్రోక్తంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ఉత్సవ విగ్రహాలను అమిద్యాల గ్రామానికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉట్ల మానును అలంకరించి, భక్తుల జయజయధ్వానాలు, మంగళవాయిద్యాల నడుమ ఉట్ల మానోత్సవ ఘట్టాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ రేగటి నాగరాజు మరియు పాలకమండలి సభ్యులు ప్రత్యక్షంగా పాల్గొని ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామం నుండి మరియు పరిసర ప్రాంతాల నుండి విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారుల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు.

## పులివెందులలో ఘనంగా 'నిజం గెలిచింది' కార్యక్రమం

- 53 దీపాలు వెలిగించిన కూటమి నేతలు
- న్యాయపోరాటంతో ప్రజాస్వామ్యం గెలిచింది: కూటమి నేతలు





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 09:-** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ నిర్బంధానికి గురైన 53 రోజులను గుర్తుచేసుకుంటూ పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం 'నిజం గెలిచింది' స్మారక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 53 రోజుల నిర్బంధాన్ని సూచిస్తూ కూటమి నేతలు 53 దీపాలు వెలిగించి నిరసన ప్రతీకను చాటారు. ఈ కార్యక్రమంలో పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి,తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మారెడ్డి భరత్ రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్,తూగుట్ల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడిని అక్రమంగా నిర్బంధించినప్పటికీ రాజ్యాంగబద్ధమైన,న్యాయపరమైన పోరాటంతోనే ఆయన విడుదలయ్యారని గుర్తుచేశారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయానికి ఉన్న తిరుగులేని శక్తికి నిదర్శనమని పేర్కొన్నారు. 'నిజం గెలిచింది న్యాయం గెలిచింది ప్రజాస్వామ్యం గెలిచింది'అనే సందేశాన్ని ఈ దీపాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ విశ్వనాథ రెడ్డి,పుష్పనాథ్ రెడ్డి,పుష్పగిరి స్కూల్ ఓబుల్ రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మవరంలో నూతన యోగ సాధన మందిరం ప్రారంభం

● యోగా నిత్య జీవన విధానంగా మారాలి: మంత్రి సత్యకుమార్ యాదవ్



**ధర్మవరం, మన జనప్రగతి, సెప్టెంబర్ 09:-** ధర్మవరం పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ టెర్రస్‌పై ధర్మవరం యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సింధూర్ నిత్య ధ్యాన యోగ సాధన మందిరాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ బుధవారం యోగా గురువు భీష్మయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యోగా కేవలం ఒకరోజు కార్యక్రమం కాదని, ప్రతి ఒక్కరి నిత్య జీవన విధానంలో భాగం కావాలని అన్నారు. యోగా ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత సాధ్యమవుతాయని తెలిపారు. రాష్ట్రంలో యోగాను ఇంటింటికీ తీసుకెళ్లేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఆయుష్ వైద్య విధానాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రెండేళ్లలో సుమారు లిరూ.435 కోట్లతోలి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మంత్రి తెలిపారు. 150 కొత్త ఆయుష్ డిస్పెన్సరీలులి ఏర్పాటు చేశామని, ధర్మవరం ప్రాంతానికి ఆయుర్వేద మెడికల్ కాలేజీ మంజూరైందని వెల్లడించారు. అనారోగ్యం వచ్చిన తర్వాత చికిత్స కంటే ముందుగానే వ్యాధులను గుర్తించి నివారించే ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, వెల్‌నెస్ విధానానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలు యోగా, ప్రాణాయామం వంటి ఆరోగ్యకరమైన జీవన విధానాలను అలవర్చుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, యోగా అసోసియేషన్ అధ్యక్షులు గాజుల సోమేశ్వర్ రెడ్డి, క్రీడల అధికారి కిషోర్, యోగా గురువులు, సాధకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి అరాచకానికి చంద్రబాబు అరెస్టే నిదర్శనం: మంత్రి కొల్లు రవీంద్ర



**అమరావతి, మన జనప్రగతి, సెప్టెంబర్ 09:-** అరెస్టులు, అరాచకాలతో మంచిని అణచివేయడం ఎవరి తరమూ కాదని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టుకు మూడేళ్లు పూర్తైన సందర్భంగా మచిలీపట్నంలోని టీడీపీ కార్యాలయంలో కొవ్వొత్తులు వెలిగించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సెప్టెంబర్ 9 రాష్ట్ర చరిత్రలో చీకటి రోజని, ప్రజా సమస్యలపై పోరాడుతున్న చంద్రబాబుపై కక్షపూరితంగా తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేశారని ఆరోపించారు. ఆ సమయంలో రాజకీయాలకు అతీతంగా ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు పెద్దఎత్తున రోడ్డెక్కి నిరసనలు తెలిపారని అన్నారు. చంద్రబాబు అరెస్టుతో జగన్ రెడ్డి అరాచక పాలనపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఉద్యోగాలు, ఉపాధి కల్పించలేదని విమర్శించిన రవీంద్ర, కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహిస్తుంటే జగన్ రెడ్డి అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. డీఎస్సీపై ఆరోపణలు చేసే ముందు వైసీపీ పాలనలో జరిగిన వివిధ వ్యవహారాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరం, అమరావతి, పట్టిసీమ, వెలిగొండ తదితర ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తోందని తెలిపారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ, కోస్తా ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గోపు సత్యన్నారాయణ, గొర్రెపాటి గోపీచంద్, మోటమర్రి బాబా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ నీటి భద్రతపై ఏపీ దృష్టి

- భవిష్యత్ నగరాల కోసం సమగ్ర నీటి ప్రణాళిక, పునర్వినియోగానికి ప్రాధాన్యం



**నెల్లూరు మన జనప్రగతి, సెప్టెంబర్ 09::-** పట్టణ నీటి భద్రత, మురుగునీటి పునర్వినియోగం, వాతావరణ మార్పులను తట్టుకునే మౌలిక వసతులు, సాంకేతిక ఆధారిత పట్టణ నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ తెలిపారు. ముంబైలో జరుగుతున్న ఐఫాట్ ఇండియా-2026లో ఆయన 'వై వన్ వాటర్ మ్యాటర్స్ ఫర్ ఇండియాస్ అర్బన్ ఫ్యూచర్' అంశంపై ప్రసంగించారు. భవిష్యత్ నగరాల్లో నీటి భద్రతను ప్రణాళికలో అంతర్భాగంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. నీటి వృథాను తగ్గించడం, వర్షపు నీటి సేకరణ, మురుగునీటి శుద్ధి, పునర్వినియోగం, భూగర్భ జలాల పునర్భరణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నీటి సరఫరా, డ్రైనేజీ, రహదారులు, చెరువులు, పార్కులను సమగ్ర పట్టణ వ్యవస్థలో భాగంగా ప్రణాళిక చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని 121 పట్టణ స్థానిక సంస్థల్లో గ్యాప్ అసెస్‌మెంట్ రిపోర్టులు, మౌలిక వసతుల పెట్టుబడి ప్రణాళికలు పూర్తయ్యాయని తెలిపారు. అమరావతి మాస్టర్ ప్లాన్‌లో శు ద్ధి చేసిన మురుగునీటి పునర్వినియోగం, నెట్-జీరో లిక్విడ్ డిశ్చార్జ్, ప్రత్యేక నీటి యుటిలిటీ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. పట్టణ నీటి నిర్వహణలో డేటా, డిజిటల్ టెక్నాలజీ వినియోగం కీలకమని పేర్కొన్న సురేష్ కుమార్, నీటి నష్టాలు, పైప్‌లైన్ సమస్యలు, వరద ముప్పును ముందుగానే గుర్తించే వ్యవస్థలను అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రారంభించిన లిమెగా సిటీస్ వాటర్ అలయన్స్ (వీజబౌ)లి ద్వారా నగరాలు తమ అనుభవాలు, పరిష్కారాలను పరస్పరం పంచుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐఫాట్ ఇండియా-2026లో ఏపీ పారిశుధ్య, వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాలను ప్రదర్శిస్తూ ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేశారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర, ఆపరేషన్ క్లీన్ స్వీప్, వేస్ట్-టు-ఎనర్జీ, ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి కార్యక్రమాలను ఇందులో ప్రదర్శిస్తున్నారు. కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ బి.సునీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు ఆత్మగౌరవంలో ఎక్కడా తలవంచరు: మంత్రి సత్యకుమార్ యాదవ్



**ధర్మవరం, మన జనప్రగతి, సెప్టెంబర్ 09:-** బీసీలు బలహీన వర్గాలు కాదని, ఆత్మగౌరవం విషయంలో ఎవరి ముందు తలవంచరని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అన్నారు. గొట్లూరు గ్రామంలో నిర్వహించిన బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీ కుటుంబంలో జన్మించిన నరేంద్ర మోదీ ప్రధానిగా దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానానికి తీసుకెళ్తున్నారని మంత్రి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. సెప్టెంబర్ 17 నుంచి నిర్వహించే సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత రెండేళ్లలో ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టామని సత్యకుమార్ తెలిపారు. జలజీవన్ మిషన్, రహదారుల నిర్మాణం, విద్యుత్ సమస్యల పరిష్కారం, కదిరిముదిగుబ్బ మధ్య సుమారు రూ.650 కోట్లతో హైవే అభివృద్ధి, ఆయుర్వేద మెడికల్ కాలేజీ, మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ముదిగుబ్బ ఆస్పత్రి, విలేజ్ హెల్త్ సెంటర్లు, ధర్మవరంలో డయాలసిస్ సదుపాయాలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ప్రయోజనాలు అందించడమే తన విధానమని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదాలతో ధర్మవరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోపి శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్, రాష్ట్ర, జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గరివిడి వెటర్నరీ కళాశాలపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు: మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి, మన జనప్రగతి, సెప్టెంబర్ 09:-** గరివిడి వెటర్నరీ కళాశాలకు వీసీఐ అనుమతుల అంశంపై వైసీపీ నేతలు విమర్శలు చేయడం హాస్యాస్పదమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఐదేళ్లు అధికారంలో ఉన్న వైసీపీ ఒక్క బోధనా పోస్టు కూడా భర్తీ చేయకుండా కళాశాలను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. 2016లో టీడీపీ ప్రభుత్వం గరివిడిలో వెటర్నరీ కళాశాలను ఏర్పాటు చేసిందని, రూ.81.72 కోట్లతో పరిపాలనా అనుమతులు మంజూరు చేసి, సుమారు 90 ఎకరాల భూమిలో నిర్మాణాలు ప్రారంభించామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో పాటు కాంట్రాక్టర్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, కూటమి ప్రభుత్వం వాటిని పరిష్కరించిందన్నారు. వీసీఐ ఇటీవల నిర్వహించిన పరిశీలనలో కళాశాల మౌలిక వసతులు సంతృప్తికరంగా ఉన్నాయని, ప్రధానంగా బోధనా సిబ్బంది కొరత కారణంగానే అనుమతుల సమస్య ఏర్పడిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అవసరమైన పరికరాలు సమకూర్చడంతో పాటు భవనాలు, క్లినికల్ కాంప్లెక్స్, బాలురు, బాలికల వసతిగృహాల పనులను పూర్తి చేసిందన్నారు. కళాశాలలో ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లతో కలిపి లి253 బోధనా పోస్టుల భర్తీకిలి ఆర్థిక శాఖ అనుమతి పొందామని, ఇప్పటికే కాంట్రాక్ట్ అధ్యాపకులను నియమించి బోధనా సిబ్బంది సంఖ్యను 77కు పెంచామని అచ్చెన్నాయుడు తెలిపారు. ఆరు నెలల్లో నియామక ప్రక్రియ పూర్తి చేసి వీసీఐ అనుమతులను పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు. వైసీపీ నేతలు విమర్శలు చేసే ముందు తమ ఐదేళ్ల పాలనను ఆత్మపరిశీలన చేసుకోవాలని మంత్రి సూచించారు.

# రైల్వే కోడూరులో వృద్ధురాలి హత్య కేసు ఛేదన

● 24 గంటల్లోనే కేసును ఛేదించిన పోలీసులు.. ఇద్దరు నిందితుల అరెస్ట్

● బంగారు ఆభరణాలు, నగదు, సెల్ఫోన్ స్వాధీనం.



**రైల్వే కోడూరు మన జనప్రగతి సెప్టెంబర్ 09:-**రైల్వే కోడూరులో సంచలనం సృష్టించిన వృద్ధురాలి హత్య కేసును పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. రైల్వే కోడూరు పట్టణంలోని వినాయకనగర్‌లో 70 ఏళ్ల రాజుపాలెం మంగమ్మ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు నిర్వహించారు. డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్, ఫింగర్‌ప్రింట్స్, డ్రోన్ సర్వైలెన్స్‌తో పాటు సీసీ కెమెరాల ఫుటేజీని పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. మృతురాలు ఒంటరిగా నివసిస్తుండటంతో పాటు ఆమె వద్ద ఉన్న సుమారు 4 తులాల బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో, ఆభరణాల కోసమే హత్య జరిగి ఉండవచ్చనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేశారు. ఈ క్రమంలో వినాయకనగర్‌కు చెందిన జైనూ బీ, ఆమె కుమారుడు ఇస్సాక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా హత్యకు సంబంధించిన కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల ప్రకారం.. మంగమ్మను ఇంట్లోకి పిలిపించి ఆమెపై దాడి చేసి హత్య చేసిన అనంతరం, ఆమె ధరించిన బంగారు గొలుసు, చెవికమ్మలు, ఉంగరాన్ని తీసుకున్నట్లు విచారణలో వెల్లడైంది. అనంతరం ఆధారాలను తొలగించేందుకు ప్రయత్నించి మృతదేహాన్ని ఇంటి బయటకు తీసుకువచ్చి సందులో పడేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు ఇస్సాక్ బంగారు చెవికమ్మలను పాన్ బ్రోకర్ వద్ద కుదువ పెట్టి రూ.5 వేల నగదు తీసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. నిందితుల నుంచి 32.350 గ్రాముల బంగారు గొలుసు, 3 గ్రాముల బంగారు చెవికమ్మలు, 2.450 గ్రాముల బంగారు ఉంగరం, రూ.2,500 నగదు, సెల్‌ఫోన్, నేరానికి ఉపయోగించిన గుండ్రాయి, విరిగిన పప్పుగుత్తి, అలాగే బంగారు చెవికమ్మలు కుదువ పెట్టిన రసీదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఇస్సాక్‌పై గతంలోనూ రైల్వే కోడూరు, రాజంపేట, పుల్లంపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 6 దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. కేసును వేగంగా ఛేదించిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ అభినందించారు. ఒంటరిగా నివసించే వృద్ధుల భద్రతపై కుటుంబ సభ్యులు, స్థానికులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే 112కు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

# ధరల భారాన్ని తగ్గించాలని సిపిఐ ఆందోళన



**ఉరవకొండ మన జన ప్రగతి సెప్టెంబర్ 09:-** ప్రజలపై ధరల భారాన్ని మోపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను వ్యతిరేకిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం ఉరవకొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ కార్యదర్శి చెన్నారాయుడు మాట్లాడుతూ 2014 నుంచి నిత్యావసర ధరలు నిరంతరం పెరుగుతూ పేదలు, కార్మికులు, రైతులు, చిరువ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలపై పెనుభారం మోపుతున్నాయని ఆరోపించారు. బియ్యం, పప్పుధాన్యాలు, వంటనూనె, పాలు, చక్కెర, ఉప్పు ధరలు మండిపోతున్నాయని, కూరగాయల ధరలు సామాన్యులకు అందకుండా పోతున్నాయన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను సైతం నియంత్రించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించడంతో పాటు నల్లబజారు, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరతను అరికట్టాలని కోరారు. తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పార్టీ నాయకులు గన్నే మల్లేష్, హనుమంతు, ఆంజనేయులు, నవీన్‌కుమార్, కాజా, నూర్జహాన్, వన్నూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన బీజేపీ నాయకులు



**అనంతపురం మన జనప్రగతి సెప్టెంబర్ 09:-** అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను స్థానిక ఆర్‌అండ్ బి గెస్ట్ హౌస్‌లో బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి మూడ్ కేసవ నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి గణేష్‌లతో పాటు పలువురు నాయకులు ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను పొన్నాడ, శాలువాతో చిరు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన ప్రాంతాల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ఈ సందర్భంగా చర్చించినట్లు సమాచారం.

# 41వ డివిజన్లో టీడీపీ నిజం గెలిచింది కార్యక్రమను నిర్వహించిన కుటమి నాయకులు



**కాకినాడ మన జనప్రగతి సెప్టెంబర్ 09:-** కాకినాడ నగరంలోని 41 డివిజన్లో నిజం గెలిచింది అనే కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 41 డివిజన్లోని ఇంచార్జ్ జొన్నాడ వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి టీడీపీ కార్యాలయం వద్దని వెలిగించి నిజం గెలిచింది, టీడీపీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు డాక్టర్ కొండమూరి సత్యనారాయణ మాట్లాడుతూ చంద్రబాబు లాంటి నేతను అరెస్ట్ అక్రమంగా చేశారన్నారు. చంద్రబాబుపై పెట్టిన కేసు అక్రమంగా బనాయించారని దీంతో కోర్టు కొట్టేసి చంద్రబాబుని నిర్దోషిగా ప్రకటించారన్నారు. 53 రోజుల పాటు చంద్రబాబుని జైల్లో పెట్టిన ఎట్టి పరిస్థితుల్లోని ఏకాగ్రత కోల్పోకుండా తిరిగి మరింత ఉత్సాహంతో ప్రజల వద్దకు వెళ్లి పార్టీని అధికారంలోకు తీసుకువచ్చారని చెప్పారు. అభివృద్ధి ప్రదాత అని దూరదృష్టి గల వ్యక్తి చంద్రబాబు అన్నారు. చంద్రబాబు అరెస్ట్ దేశ రాజకీయాల్లో మలుపని జగన్ పతనానికి కారణమైందని డాక్టర్ కొండమూరి చెప్పారు. అనంతరం టీడీపీ జిందాబాద్ కూటమి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వాసిరెడ్డి సత్యకుమార్, మైలపల్లి విద్యాసాగర్, పోలిపల్లి దుర్గాప్రసాద్, వాసంశెట్టి శ్రీనివాస్, కవికొండల భీమ శేఖర్, చిందాన సూరిబాబు, గుత్తుల భారతి, అడపా మణి, మేడిశెట్టి నీలిమ, పెంకే రామలక్ష్మి, సూరికొండ సుబ్రహ్మణ్యం, కె వెంకటేశ్వర రావు, మోటూరి మధు తదితరులు పాల్గొన్నారు...

# కడపను దక్షిణ భారతదేశంలో ప్రధాన పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దుతాం

**ఇన్వెస్ట్ కడప' కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**పెట్టుబడిదారులకు భూమి నుంచి అనుమతుల వరకు సంపూర్ణ సహకారం**

**ఒకే వేదికపై అన్ని సేవలు**

**అందుబాటులోకి డిజిటల్ పోర్టల్**



**కడప, మన జనప్రగతి సెప్టెంబర్ 09:–** వ్యవసాయ ఆధారిత జిల్లాగా ఉన్న కడపను పారిశ్రామిక, వాణిజ్య, ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా తీర్చిదిద్ది, భవిష్యత్‌లో దక్షిణ భారతదేశంలోనే ప్రధాన పెట్టుబడి కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా 'ఇన్వెస్ట్ కడప'ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఇన్వెస్ట్ కడప' కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావనతో పాటు పలువురు పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, నైపుణ్య నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని పెట్టుబడి అవకాశాలు, వనరులు, సామర్థ్యాలను ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు, పెట్టుబడిదారులు తమ ఆలోచనతో కడపకు వచ్చిన రోజు నుంచి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు అవసరమైన భూమి, వనరులు, అనుమతులు, వివిధ శాఖల సమన్వయం వంటి అంశాల్లో సంపూర్ణ సహకారం అందించడమే 'ఇన్వెస్ట్ కడప' ప్రధాన ఉద్దేశమన్నారు. **పెట్టుబడి ఆలోచన నుంచి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు** పెట్టుబడిదారులు 'ఇన్వెస్ట్ కడప'ను సంప్రదించిన వెంటనే జిల్లాలో పెట్టుబడులకు అనువైన ప్రాంతాలు, పారిశ్రామిక భూముల లభ్యత, నీటి వనరులు, విద్యుత్, రహదారి అనుసంధానం తదితర వివరాలను అందిస్తామని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ నుంచి అనుమతులు పొందే వరకు మార్గదర్శకత్వం అందించడంతో పాటు, భూమి కేటాయింపు అనంతరం అవసరమైన అన్ని అనుమతుల కోసం సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తామని చెప్పారు. పెట్టుబడిదారులు వివిధ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఒకే కేంద్రం ద్వారా సేవలు అందించడం 'ఇన్వెస్ట్ కడప' ప్రత్యేకత అని పేర్కొన్నారు. సంక్లిష్టమైన ప్రాజెక్టులకు అవసరమైన శాఖల మధ్య సమన్వయ బాధ్యతను కూడా ఈ కేంద్రం చేపడుతుందని తెలిపారు. **బయటి రాష్ట్రాల పెట్టుబడిదారులకు ప్రత్యేక సహకారం** ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చే పెట్టుబడిదారులకు కడపలో అడుగుపెట్టిన మొదటి రోజు నుంచే అవసరమైన సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు.

పెట్టుబడి అవకాశాలను వివరించడం, భూములను సందర్శింపజేయడం, సాంకేతిక సందేహాలను నివృత్తి చేయడం, వనరులపై సమాచారం అందించడం, సంబంధిత శాఖలతో సమన్వయం చేయడం వంటి సేవలను అందిస్తామని చెప్పారు. **పరిశ్రమలకే పరిమితం కాదు** 'ఇన్వెస్ట్ కడప' కేవలం పారిశ్రామిక రంగానికే పరిమితం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యుత్, సౌర, పవన విద్యుత్, ఇంధనం, విద్యుత్ ప్రసారం, ఖనిజాల శుద్ధి, గనులుఖనిజాలు, పర్యాటకం, వాణిజ్యం, రియల్ ఎస్టేట్ తదితర రంగాల్లో పెట్టుబడులకు కూడా సహకారం అందిస్తామని తెలిపారు. పెట్టుబడిదారులకు అవసరమైన చేయూత, సమాచారాన్ని ఒకే వేదికపై అందించడం ద్వారా కడపను పెట్టుబడులకు అనువైన గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, వ్యాపారవేత్తలు, ఇన్వెస్టర్లు, ఎంటర్ప్రెన్యూర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణపై కమిషన్ సభ్యురాలి పర్యటన

**● 10, 11 తేదీల్లో వైఎస్ఆర్ కడప జిల్లాలో పలు సంస్థల తనిఖీ**



**కడప,టౌన్ మన జనప్రగతి సెప్టెంబర్ 09:–** రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కె.జి. పద్మలత సెప్టెంబర్ 10, 11 తేదీల్లో వైఎస్ఆర్ కడప జిల్లాలో పర్యటించనున్నారు. జిల్లాలో బాలల హక్కుల చట్టాల అమలు, సంక్షేమ పథకాల తీరును పరిశీలించేందుకు ఆమె ఈ పర్యటన చేపట్టనున్నట్లు జిల్లా మహిళా, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి పి. రమాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 10న కడపలోని అంగన్‌వాడీ కేంద్రం, సెంట్రల్ జైలు, మహిళా జైలు, దత్తత సంస్థ, కడప ప్రభుత్వ ఆసుపత్రిలోని మానసిక ఆరోగ్య ఆసుపత్రి, ఏకీకృత సహాయ కేంద్రం, చిన్నపిల్లల వార్డులను కమిషన్ సభ్యురాలు సందర్శించి పరిశీలిస్తారు. అనంతరం ప్రభుత్వ బాలుర వసతి గృహం, మహిళా పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేస్తారు. సెప్టెంబర్ 11న ఖాజీపేటలోని స్మార్ట్ కిచెన్, ఏపీ మోడల్ స్కూల్, బద్వేలు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శిస్తారు. అక్కడ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తారు. అనంతరం ప్రొద్దుటూరులో గ్రామీణ, పట్టణ ప్రాజెక్టులకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలతో బాలల రక్షణలో వారి పాత్రపై సమావేశమై ముఖాముఖి చర్చిస్తారు. కమిషన్ సభ్యురాలి పర్యటనలో ఎలాంటి సమన్వయ లోపాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగం సంబంధిత అధికారులను ఆదేశించింది. కేటాయించిన విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# వైవీయూలో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ పీజీ ప్రవేశాలు

**నూతన విద్యార్థులకు సీట్ అలాట్మెంట్ ఆర్డర్లు అందజేసిన వైవియు వి.సి. ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్**



**కడప, మన జనప్రగతి సెప్టెంబర్ 09:–** యోగి వేమన విశ్వవిద్యాలయంలో బ్యాచిలర్ డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల ప్రవేశాలు విశ్వవిద్యాలయంలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ లో బుధవారం ప్రారంభమయ్యాయి. డి ఓ ఏ డైరెక్టర్ ఆచార్య వి.రామకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రవేశాలలో తొలి రోజు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ హాజరై విద్యార్థులకు అడ్మిషన్ పత్రాలు (సీట్ అలాట్మెంట్ కాపీల) ను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో ఆన్లైన్ అడ్మిషన్ మాడ్యూల్ ఫర్ డిగ్రీ కాలేజెస్ ( ఓ ఎ యం డి సి) ద్వారా దరఖాస్తు చేసుకొని వెబ్ ఆప్షన్స్ చేసిన వారు మెరిట్ ప్రాతిపదికన విశ్వవిద్యాలయానికి ఎంపికయ్యారు. ఫైవ్ ఇయర్స్ ఇంటిగ్రేటెడ్ కోర్సులైన బయోటెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్, అప్లై జియాలజీ, ఎకనామిక్స్, ఇంగ్లీష్, ఫిజిక్స్, తెలుగు, బీఎస్సీ ఆనర్స్ కోర్సులైన ఫిజిక్స్, కెమిస్ట్రీ, బీకాం ఆనర్స్ కోర్స్ అయినా కంప్యూటర్ అప్లికేషన్ , బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ కోర్సులలో విద్యార్థులు చేరారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ బోధనా రంగంలో విశేష అనుభవం గల ప్రొఫెసర్లచే నాణ్యమైన బోధన, విస్తృతమైన జ్ఞానాన్నిచ్చే గ్రంథాలయం, చక్కటి వసతి గృహాల సౌకర్యం, ఆహ్లాదకరమైన వాతావరణం లో చదువుకునేందుకు అనువైన కేంద్రంగా వైవియూ ఉందన్నారు. మొదటి రోజు నుంచే నిర్దిష్టమైన లక్ష్యాలతో చక్కగా చదువుకోవాలని ఉద్బోధించారు. ప్లేస్మెంట్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. మీ కలలను నెరవేర్చుకునేందుకు విశ్వవిద్యాలయం చక్కటి వేదికన్నారు. రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాల్లో యోగివేమన మొదటి మూడు వరుసల్లో ఉందని స్పష్టం చేశారు. ప్రవేశాలు పొందిన విద్యార్థులు అభినందించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాస్ ప్రవేశాలను పర్యవేక్షించారు. ప్రొఫెసర్ ఎస్. రఘునాథ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో నిష్ణాతులైన వైస్ ఛాన్సర్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం ముందుకు వెళుతోందని అది మీకు చక్కగా ఉపయోగపడుతుందన్నారు. విశ్వవిద్యాలయంలో లభించే వసతుల గురించి వివరించారు. ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ విజయభారతి ఉద్యోగ అవకాశాల గురించి తెలిపారు. ప్రవేశాల నిర్వహణ ప్రక్రియలో డైరెక్టరేట్ అడ్మిషన్స్ అసోసియేట్ డైరెక్టర్లు ప్రొఫెసర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ కోటా మృత్యుంజయరావు, పలు విభాగాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు (సి) పాల్గొన్నారు.

# భాగవతం ఒక మోక్ష శాస్త్రం

**● భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానం**

**● పురాణ ఇతిహాసాలు సమాజానికి నిత్య చైతన్య దీపికలు**

**● మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**తొండూరు,మన జనప్రగతి సెప్టెంబర్ 09:–** పురాణ ఇతిహాసాలు సమాజానికి దిక్సూచికలని, నిత్య చైతన్య దీపికలని, భాగవతం ఒక మోక్ష శాస్త్రమని, భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానమని మాజీ రాజ్యసభ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. గత వారం రోజులుగా పులివెందుల భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో తొండూరు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న భాగవత సప్తాహ పఠన యజ్ఞం బుధవారం ఆధ్యాత్మిక శోభతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి హాజరై భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామాయణం ఒక ఆదర్శ శాస్త్రమైతే, మహాభారతం ఒక నీతి శాస్త్రమని, మహాభాగవతం ఒక మోక్ష శాస్త్రమని పేర్కొన్నారు. 12 స్కంధాలు, 335 అధ్యాయాలు, 18 వేల శ్లోకాలతో వ్యాస మహర్షి సంస్కృతంలో రచించిన భాగవతాన్ని సహజకవి బమ్మెర పోతనామాత్యుడు తెలుగులోకి ఆంధ్రీకరించి తెలుగు ప్రజలకు అందించారని తెలిపారు. ఇది తెలుగు ప్రజలకు లభించిన గొప్ప ఆధ్యాత్మిక వారసత్వ సంపద అని అన్నారు. శ్రీ మహావిష్ణువు దశావతారాల వర్ణనా వైభవమే భాగవతమని, ప్రహ్లాదుడు, ధ్రువుడు, ముచుకుందుడు, అంబరీషుడు, కుచేలుడు వంటి భాగవతోత్తముల గాథల ద్వారా భాగవతం ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదిస్తుందని తులసి రెడ్డి వివరించారు. భక్తిశ్రద్ధలతో వారం రోజుల పాటు భాగవతాన్ని పఠించినా, ఆలకించినా, నిర్వహించినా మోక్ష ప్రాప్తి కలుగుతుందని ప్రతీతి ఉందన్నారు. కలియుగ ఆరంభంలో పవిత్ర గంగా నది తీరాన శుక మహర్షి అధ్యక్షతన పరీక్షిత్తు మహారాజు తొలిసారిగా భాగవత సప్తాహ కార్యక్రమాన్ని నిర్వహించారని, దాని ఫలితంగా పరీక్షిత్తు మహారాజు మోక్ష ప్రాప్తి పొందారని పురాణ ప్రతీతి ఉందన్నారు. అటువంటి పవిత్రమైన భాగవత సప్తాహ కార్యక్రమాన్ని తొండూరు మండల కేంద్రంలో పులివెందుల భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని తులసి రెడ్డి అన్నారు.

# వేములలో ఘనంగా నాగెళ్ల సాంబశివారెడ్డి 66వ జన్మదిన వేడుకలు





**నాయకులు,కార్యకర్తలు, అభిమానుల నడుమ కేక్ కట్**

**పూలబొకేలు,శాలువాలతో సత్కరించిన ప్రజాప్రతినిధులు**

**వేముల మన జనప్రగతి సెప్టెంబరు 09:–**వేముల మండల వైకాపా మండల కన్వీనర్, సీనియర్ నాయకుడు నాగెళ్ల సాంబశివారెడ్డి 66వ జన్మదిన వేడుకలు బుధవారం వేములలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో నాగెళ్ల సాంబశివారెడ్డి కేక్ కట్ చేయగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయనను పూలబొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. నాగెళ్ల సాంబశివారెడ్డి అజాతశత్రువుగా అందరి అభిమానాన్ని పొందుతున్నారని, పేదలు,బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. వేముల మండల అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొంటూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. జడ్పీటీసీ కోకటం వెంకట బాయపురెడ్డి, పీసీబీ సభ్యుడు మరక శివకృష్ణారెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,యువ నాయకులు నాగెళ్ల హర్షవర్ధన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి,ప్రవీణ్‌కుమార్‌రెడ్డి,న్యాయవాది హరినాథ్‌రెడ్డి,యువజన విభాగం కార్యనిర్వాహక సభ్యుడు సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అనంతరం చల్లా వెంకట నారాయణ కుమారులు శివరామకృష్ణయ్య, సునీల్‌కుమార్ శ్రీకృష్ణుడి విగ్రహాన్ని నాగెళ్ల సాంబశివారెడ్డికి జ్ఞాపికగా అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్‌రెడ్డి,నరసింహారెడ్డి,రామచంద్రారెడ్డి,వెంకటరమిరెడ్డి,పేరం గంగిరెడ్డి,ఎద్దుల విజయభాస్కర్‌రెడ్డి,వర్ర లక్ష్మిరెడ్డి,వర్ర మల్లికార్జునరెడ్డి,వర్ర రవీంద్రరెడ్డి, శివశంకర్‌రెడ్డి, చెల్లుబోయిన రెడ్డయ్య, సర్పంచులు శ్రీనివాసులు,చెన్నారెడ్డి,ధర్మతేజరెడ్డి,రామసుబ్బారెడ్డి,బస్ సుబ్బారెడ్డి, నిరంజన్‌రెడ్డి,ఈసీ మహేశ్వర్‌రెడ్డి, నాగప్ప,రమణ,వేమనారాయణరెడ్డి,సుదర్శన్‌రెడ్డి,రాఘవరెడ్డి,రమేష్‌రెడ్డి,సోహైల్,భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

# అలవలపాడు ఎంపీటీసీ బరిలో భూమిరెడ్డి విజయభారతి?

**- మైనింగ్ అక్రమాలపై పోరాటమే లక్ష్యంగా సీపీఐ తరపున పోటీకి సన్నాహాలు**



**వేంపల్లి/ పులివెందుల మన జనప్రగతి సెప్టెంబర్ 09:–** వేంపల్లి మండలం అలవలపాడు ఎంపీటీసీ స్థానానికి కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) తరపున ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు భూమిరెడ్డి విజయభారతి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు సీపీఐ నాయకత్వంతో ఆమె చర్చలు జరిపినట్లు సమాచారం. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య సోదరిగా గుజ్జల కుటుంబం తో ఉన్న సానిహిత్యం వల్ల విజయభారతి ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. విద్యారంగ సమస్యలపై తనదైన స్వరాన్ని వినిపిస్తున్న ఆమెను స్థానిక ప్రజా సమస్యలపై పోరాటానికి తీసుకురావాలని సీపీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రత్యేకంగా వేంపల్లి మండలంలో మైనింగ్ కార్యకలాపాలపై వస్తున్న ఆరోపణలు,పర్యావరణంప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలను ఎంపీటీసీ వేదికగా ప్రశ్నించాలనే లక్ష్యంతో విజయభారతిని బరిలోకి దింపేందుకు సీపీఐ ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అలవలపాడు గ్రామంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన స్థానిక నాయకుల మధ్య సాన్నిహిత్యంపై కూడా ప్రజల్లో చర్చ జరుగుతున్న నేపథ్యంలో.. ప్రజా సమస్యలను ప్రధాన ఎజెండాగా చేసుకుని వామపక్ష అభ్యర్థిని రంగంలోకి దించితే రాజకీయంగా ప్రభావం చూపవచ్చని సీపీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆమె బరిలోకి దిగితే అలవలపాడు ఎంపీటీసీ ఎన్నిక రాజకీయంగా ఆసక్తికరంగా మారే అవకాశం ఉంది.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174